



ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ ఆనంద్

దీర్ఘకాలిక సెలవుపై ఎసిపి

◆ బెదిరింపులు, ఒత్తిళ్లే కారణమా..? ◆ అక్రమ నిర్మాణాల తొలగింపుతో ఓ రాజకీయనేత దుర్భాషలు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

అనంతపురం కార్పొరేషన్ పరిధిలోని నగరంలోని బిల్డింగ్ ప్లాన్లకు విరుద్ధంగా సాగించే నిర్మాణాలను ఆగస్టు తర్వాత తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు అధికారులు తొలగింపు చర్యలను నిబంధనల మేరకు చేపడుతున్నారు. ఇందులో భాగంగా అధికారులపై కొందరు రాజకీయ బెదిరింపులు, ఒత్తిళ్లు అధికం అయినట్లు ప్రచారం సాగుతోంది. ఈ బెదిరింపులు, ఒత్తిళ్లు ఎక్కువ కావడంతో బెంబేలెత్తిన అసిస్టెంట్ సిటీ ప్లానర్ నీరజాక్షి దీర్ఘకాలిక సెలవుపై వెళ్లినట్లు తెలుస్తోంది. అధికార పార్టీతో అంటకాగుతున్న కొందరు వ్యక్తుల మెట్లు తొలగించటానికి వెళ్లిన సదరు అధికారిపై పాలకవర్గంలోని ఒక సభ్యుడు బెదిరింపులకు దిగుతూ దుర్భాషలాడారిని సిబ్బంది వాపోతున్నారు. నాలుగు రోజుల క్రితం నగరంలో అక్రమ నిర్మాణాలు తొలగించడానికి వెళ్లిన అసిస్టెంట్ సిటీ ప్లానర్ నీరజాక్షిని పాలకవర్గం సభ్యుడు తన వద్దకు పిలిపించుకుని తీవ్ర పదజాలంతో దుర్భాషలాడినట్లు సిబ్బంది చర్చించుకుంటున్నారు. అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో నిబంధనల మేరకు పని చేయడమే తప్పుగా మారిందని ఆమె ఉన్నతాధికారుల ఎదుట



ఆవేదన చెందినట్లు తెలిసింది. దూషణలపై కలత చెందిన సదరు అధికారి నాలుగు రోజుల క్రితం బుధవారం వరకు సెలవు వెళ్లారు. అనంతరం సెలవును ఈనెల 31వ తేదీ వరకు పొడిగించారు. రాజకీయ పార్టీ నేతల దూషణలతో ఇక్కడ విధులు నిర్వహించడం కంటే మరొకచోటుకు వెళ్లడమే మంచిదనే అభిప్రాయంతో ఆమె సెలవును పొడిగించుకున్నట్లు సిబ్బంది చర్చించుకుంటున్నారు. గతంలో అదే స్థానంలో పనిచేసిన ఇన్‌ఛార్జి ఒకరు అధికార పార్టీ నేతలు, వారితో సంబంధం బాంధవ్యాలు కలిగిన ఇతరులు చెప్పిందే వేదంగా భావించి కార్యాలయానికే పరిమితం అయ్యారు. ఇదే సమయంలో నగరంలో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా సాగాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవటంతో ప్రయివేటు వ్యక్తుల దందా జోరుగా సాగింది.

ఉద్యోగోన్నతిపై చిత్తూరు జిల్లా నుంచి బదిలీపై వచ్చిన నీరజాక్షి అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా అనంత కార్పొరేషన్‌లో బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి నగరంలో నిబంధనల విరుద్ధంగా జరిగిన నిర్మాణాలను కూల్చివేతను ప్రారంభించారు. ఈ చర్య అక్రమ నిర్మాణదారులతో డబ్బులు తినే ప్రయివేటు వ్యక్తులకు నచ్చలేదు. అడుగడుగునా ఆ అధికారినికి అడ్డంకులు సృష్టించడం ప్రారంభించారు. బిల్డింగ్ పీనలైజేషన్ స్కీంలో దరఖాస్తు చేసుకునే వారిని స్థానిక ప్రజాప్రతినిధిని కలవాలని ప్రయివేటు వ్యక్తులు సూచిస్తుండటం గమనార్హం. ప్రయివేటు వ్యక్తుల దందాతో బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం కింద ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన కోట్లాది రూపాయల ఆదాయానికి గండిపడినట్లు అవుతోంది. ఇంత జరుగుతున్నా బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం కింద భారీ ఎత్తున నిధులు సమకూరుతాయని ఆశిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి స్థానిక నేతలు, అధికారుల అక్రమ వ్యాపారాలతో భారీ ఎత్తున గండిపడినట్లు అవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్నతాధికారులు స్పందించి నగరంలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకవడమే కాకుండా, అధికారులపై రాజకీయ నేతల పెత్తనాన్ని నియంత్రించాలనే భావన ఉద్యోగ వర్గాల నుంచి వ్యక్తం అవుతోంది.

పల్స్‌పోలియోను విజయవంతం చేద్దాం

వందశాతం చిన్నారులకు చుక్కలు వేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా ఆదివారం నాడు నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని వందశాతం విజయవంతం చేసేలా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. ఆదివారం నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం అనంతపురం నగరం ఆర్ట్స్ కళాశాల నుంచి సప్తగిరి సర్కిల్ వరకు పల్స్ పోలియో అవగాహన ర్యాలీ కలెక్టర్ పచ్చజెండా ఊపి ప్రారంభించి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నాడు పల్స్ పోలియో కార్యక్రమం జరగనుందన్నారు. జిల్లాలో ఐదు సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులు 2,84,774 మంది ఉన్నారన్నారు. వీరందరికీ వందశాతం పోలియో చుక్కలు వేయాల్సి ఉందన్నారు. జిల్లాలోని 31 మండలాల పరిధిలో 51 పిహెచ్‌సిలు, 25 యూపీహెచ్‌సిలు, 6 పిపియూనిట్లు కలుపుకుని మొత్తం 82 యూనిట్లలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 1,451, అర్బన్ ప్రాంతాల్లో 334 కలుపుకుని మొత్తం 1,785 పోలింగ్ బూత్‌లలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం 5,247 మంది సిబ్బందిని నియమించామన్నారు. ఆదివారం నాడు ఏదైనీ కారణాల వల్ల పోలియో చుక్కలు వేయని చిన్నారులకు 22,23వ తేదీన ఇంటికి వెళ్లి వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈబి.దేవి, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శశిభూషణ్ రెడ్డి, జిల్లా మలేరియా అధికారి ఓబులు, హెచ్‌ఈఈవో త్యాగరాజు, డిప్యూటీ హెచ్‌ఈవో గంగాధర్, వెంకటేష్ వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ డీఎస్పీ రాజు, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్తలకు తోడ్పాటు

కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

ప్రభుత్వం యువత, నిరుద్యోగుల కోసం అపార అవకాశాలను అందిస్తో తోడ్పాటును అందిస్తోందని వాటిని సద్వినియోగం చేసుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ ఓ.ఆనంద్ ఆకాంక్షించారు. ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం అనంతపురం నగరంలోని జేఎన్టీయూ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో "పర్యావరణంలో అవకాశాలు" అనే ఇతివృత్తంతో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తయారు చేసిన పలు ఉత్పత్తులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చదువుకునే సమయంలో ఇన్ని రకాల అవకాశాలు ఉండేవి కావన్నారు. ఇప్పుడైతే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, అటల్ ఇంకుబేషన్ సెంటర్ తదితర అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వాటిని ఉపయోగించుకుని యువత, నిరుద్యోగులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు స్టార్టప్‌లను ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలన్నారు. మంచి ఐడియాలు ఆలోచనలు ఉన్నట్లయితే వాటిని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, అటల్ ఇంకుబేషన్ సెంటర్ లాంటి సంస్థల్లో మరింత అభివృద్ధి చేసుకుని వ్యాపార అవకాశాల కోసం ముందుకు వెళ్లవచ్చన్నారు. పీఎంఈజిపి, ఇతర పథకాలు ఉన్నాయని, వాటిని ఉపయోగించుకోవాలని సూచించారు. యువత, నిరుద్యోగులు మంచి ఆలోచనలతో తాము అనుకున్నది సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస్ యాదవ్, జెడ్పీ సీఈఓ శివ శంకర్, డిపిఒ నాగరాజునాయుడు, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, అటల్ ఇంకుబేషన్ సెంటర్ సిఈవో డా॥చంద్రమౌళి, ఏపీఐఐసీ జూనియర్ మేనేజర్ శివ మోహన్, మేనేజర్ మల్లికార్జున, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రతి చిన్నారికీ పోలియో చుక్కలు వేయించండి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలా చూడాలని ప్రజలకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ఆదివారం రోజు రాష్ట్ర వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో ఆయన శనివారం ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే పోలియో కార్యక్రమానికి సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశాని తెలిపారు.నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ పరిధిలో ఉన్న ఐదేళ్ల లోపు చిన్నారుల తల్లిదండ్రులకు దీనిపై అవగాహన కల్పించాలన్నారు. సెంటర్ ఎక్కడ ఏర్పాటు చేశారన్నది వారికి తెలియజేయాలన్నారు.

నేడు మెగా ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

పీపుల్స్ హెల్త్ సొసైటీ ఆధ్వర్యంలో అనంతపురం అర్బన్ రాజీవ్ కాలనీ పంచాయతీ పరిధిలో ఆదివారం నాడు మెగా ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సొసైటీ నిర్వాహకులు ఎం.బాలరంగయ్య, మసూద్, బాలకష్ణ, అశ్విని తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మహదేవ్ నగర్ ప్రాథమిక పాఠశాల, రాజీవ్ కాలనీ పంచాయితీ పరిధిలో ప్రజల కోసం మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సామాన్య ప్రజలకు వైద్యం అందని ద్రాక్షలా మారిన నేపథ్యంలో పీపుల్స్ హెల్త్ సొసైటీ ఆధ్వర్యంలో రాజీవ్ కాలనీ పంచాయితీ పరిధిలోని మహదేవ్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో మెగా ఉచిత వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. షుగర్, బిపి, చర్మ, కంటి, చెవి, గొంతు, ముక్కు, స్త్రీ, గైనిక్, ఇతర ఆరోగ్య సమస్యలపై వైద్యులు పరీక్షలు చేసి మందులు అందజేస్తారన్నారు. వైద్య శిబిరానికి వచ్చే వారు వారి పాత మెడికల్ రిపోర్టులు వెంట తీసుకొని రాగలన్నారు. ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రసూన, ఇఎన్‌టి డాక్టర్ నిరంజన్, డర్మిటాలజిస్ట్ డాక్టర్ పవిత్ర, డాక్టర్ సుచిత్ర, డాక్టర్ పి.గోపాల్, డాక్టర్ కిషోర్‌లు వైద్య పరీక్షలు చేస్తారన్నారు.



అవార్డును అందుకుంటున్న జెఎన్‌టియు విసి, రిజిస్ట్రార్

జెఎన్‌టియుకు రాష్ట్రస్థాయి అవార్డు

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జెఎన్‌టియుకు ఉత్తమ ఎపి స్టేట్ ఎనర్జీ కన్సర్వేషన్ గోల్డ్ అవార్డు లభించింది. ఈమేరకు శనివారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో జెఎన్‌టియు ఉపకులపతి హెచ్.సుదర్శనరావు, రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య అవార్డును అందుకున్నారు. అవార్డు వచ్చినందుకు విసితోపాటు రిజిస్ట్రార్‌కు ఒఎస్‌డి వీసీ ఎన్.దేవన్న, యూనివర్సిటీ డైరెక్టర్లు, కళాశాల ప్రిన్సిపాల్ పి.చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.వసుంధర, తదితరులు అభినందనలు తెలిపారు.

మండలంలోనే సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి-కణేకల్లు

మండలంలో నెలకొన్న సమస్యలను మండలస్థాయిలోనే పరిష్కరించనున్నట్లు తహశీల్దార్ సాకే బ్రహ్మయ్య తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు వివిధ శాఖల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. అలాగే రోజువారి పని దినాల్లో కూడా ఉదయం 10 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకూ సమస్యలపై విన్నవించుకోవచ్చన్నారు. అలాగే మీ పరిధిలోని సచివాలయంలో కూడా అర్జీలు ఇవ్వొచ్చన్నారు. ఇక్కడ సమస్యలు పరిష్కారం కాకపోతే కళ్యాణదుర్గం డివిజన్ స్థాయి అధికారికి ఇవ్వాలని సూచించారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

ప్రజాశక్తి-గుత్తి

పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాల కోసం విద్యార్థులు కష్టపడి చదవాలని మున్సిపల్ కమిషనర్, నోడల్ అధికారి బి.జబ్బార్ మియా సూచించారు. శనివారం పట్టణంలోని ఎంఎస్ ఉన్నత పాఠశాలను సందర్శించి లీప్-100 రోజుల కరాచరణ ప్రణాళికలో భాగంగా ఆయన పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరంలో 100 శాతం విద్యార్థుల హాజరు ఉండాలన్నారు. ఉపాధ్యాయులు మెరుగైన విద్యను విద్యార్థులకు అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంఎస్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్, పిఇటి పుష్ప రాజ్, డిపిఒ నరేష్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న కమిషనర్ జబ్బార్‌మియా

'ఉపాధి'పై కుట్రలు మానుకోండి

రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు - కలెక్టరేట్ ఎదుట జీవో ప్రతులు దహనం



జీవో ప్రతులను దహనం చేస్తున్న సిపిఎం, వ్యకాసం, రైతుసంఘం నాయకులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

పేదల కూలీలకు ఆర్థిక ఆసరగా ఉన్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నీరు గార్చేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను మానుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, కౌలు రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఆ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. గేటు ముందు నిలబడి రోడ్డుపై విబిజి రామ్‌జి బిల్లు ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సూరి, ఎం.క్రిష్ణమూర్తి, ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.బాలరంగయ్య, సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్‌వి.నాయుడు, ఆర్.చంద్రశేఖర్ రెడ్డి తదితరులు హాజరై మాట్లాడుతూ మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టం స్ఫూర్తిని రద్దు చేసి విబిజి రామ్‌జి చట్టం తీసుకురావడం చూస్తుంటే పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రం కుట్ర చేస్తోందన్నారు. కోట్లాది మందికి ఉపాధి గ్యారంటీ అనే అంశాన్ని కాలరాసి జాతిపిత మహాత్మాగాంధీ పేరు స్థానంలో జిరాంజీ పేరుతో తీసుకొచ్చిన చట్టం రూ.20 కోట్ల మంది గ్రామీణ పేదలకు తీవ్ర నష్టం చేస్తుందన్నారు. 2005 మహాత్మాగాంధీ పేరుపై ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని యథావిధంగా అమలు చేసి మరింత బలోపేతం చేయాలన్నారు. 200 రోజులు పని దినాలు కల్పించేలా కేంద్రం రూ.2.50 లక్షల కోట్లు బడ్జెట్ నిధులు కేటాయించాలన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో డిఆర్‌ఒ మలోలను కలిసి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు భాస్కర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కుళ్లాయప్ప, శ్రీనివాసులరెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి, వెంకటేశులు, భవన నిర్మాణం కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి రామాంజి నేయులు, సిఐటియు ఎన్టీఆర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

డ్వామా పీడీ కార్యాలయం వద్ద ధర్నా

బి జి జి రామ్‌జి చట్టాన్ని రద్దు చేసి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డ్వామా పీడీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఏపీను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.కృష్ణమూర్తి, సూరి, జిల్లా సహాయ కార్యదర్శి కె.భాస్కర్, ఉపాధ్యక్షులు కృష్ణ, నారాయణ, కరీంసాబ్, వీరనాగప్ప, పెద్దయ్య, రామాంజి, కేశన్న, మునియప్ప, లక్ష్మిదేవి, వెంకట్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విప్ కాలవ శ్రీనివాసులు

వైద్యుల పోస్టుల భర్తీకి కృషి : విప్ కాలవ

ప్రజాశక్తి-రాయదుర్గం

రాయదుర్గంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో వైద్యుల పోస్టుల భర్తీకి కృషి చేస్తానని విప్, ఆసుపత్రి అభివృద్ధి సలహా మండలి అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు తెలిపారు. శనివారం స్థానిక ఆసుపత్రిలో విప్ అధ్యక్షతన సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆసుపత్రిని 30 పడకల నుంచి 100 పడకల స్థాయికి పెంచానన్నారు. ప్రస్తుతం ఆసుపత్రి అభివృద్ధి విషయమై పలుమార్లు అసెంబ్లీలో చర్చించినట్లు, ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి డాక్టర్ పోస్టుల భర్తీకి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఆసుపత్రిలో మరిన్ని విభాగాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. 108 వైద్య సేవలను దుర్వినియోగం చేయడం తగదన్నారు. ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆసుపత్రి అభివృద్ధి సలహా మండలి కన్వీనర్ డాక్టర్ మెర్సీ జ్ఞాన సుధా మాట్లాడుతూ ఆసుపత్రిలో సగటున ఐదారు వందల మంది అవుట్ పేషెంట్లు వైద్యసేవలకు వస్తున్నట్లు, సగటున 40 నుండి 50 మంది ఇన్ పేషెంట్లుగా చేరుతున్నట్లు తెలిపారు. 21 మంది డాక్టర్లకు ప్రస్తుతం ఏడుగురు మాత్రమే పని చేస్తున్నారన్నారు. అలాగే ఆసుపత్రిలో ఆర్వో ప్లాంట్ పని చేయడం లేదని, జనరేటర్ మరమ్మతు చేయాల్సి ఉందన్నారు. ఆసుపత్రి ఆవరణలో క్యాంటీన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రి అభివృద్ధి సలహా మండలి సభ్యులు కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు వినాయక కూడలి వినాయక అసోసియేషన్ విరాళంగా ఇవ్వడానికి ముందుకు వచ్చిందన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి అభివద్ధి కమిటీ సభ్యులు శ్రీనివాసులు, సంపత్ కుమారీ, మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి, వైద్యులు మహేష్, మన్సూర్ అలీ ఖాన్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు హనుమంత రెడ్డి, టిడిపి పట్టణ కన్వీనర్ కష్ణమూర్తి, మున్సిపల్ వార్డు సభ్యులు ప్రశాంతి, జ్యోతి, పద్మజ, టిడిపి నాయకులు హనుమంతు, భారతి, తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' ఊపిరిపోతే..!

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం జిల్లా అంటూనే నిత్యం కరువు కాటకాలకు నిలయం. ఇప్పటికే దేశంలోనే అత్యల్ప వర్షపాతం పడే ప్రాంతాల్లో అనంతపురం జిల్లాది రెండవ స్థానమే. ఉమ్మడి అనంతపురం జిల్లా అత్యంత వైశాల్యం కలిగుంది. 27 లక్షల ఎకరాల వరకు సాగుభూమి ఉంది. ఇందులో ఒకటిన్నర లక్షల ఎకరాల వరకు నిఖరమైన సాగునీటి లభ్యత ఉండగా, అత్యధికంగా వర్షాభావంపైనే ఆధారపడి పంటలు సాగవుతాయి. ఇప్పటికే అదే పరిస్థితులు అనంతపురం జిల్లాలో ఉన్నాయి. 2004కు ముంది వరుసగా వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో రైతులు, వ్యవసాయ కూలీలు ఉపాధి లేక కర్నాటక, కేరళ రాష్ట్రాలకు అత్యధిక సంఖ్యలో వలసలు వెళ్లేవారు. దీన్ని దృష్టిలో ఉంచుకునే ప్రజా సంఘాలు, మానవ హక్కులు, పౌర సంఘాలు కూడా పెద్దఎత్తున పోరాటం సాగించాయి. ఉన్న గ్రామాల్లో ఉపాధిని హక్కుగా కల్పించాలన్న డిమాండ్ రావడంతోపాటు పెద్దఎత్తున పోరాటాలు సాగాయి. వీటన్నింటి ఫలితంగా 2004లో యుపిఎ ప్రభుత్వం వామపక్షాల మద్దతుతో అధికారంలోకి వచ్చింది. ఆ సమయంలో వామపక్షాల ఒత్తిడి మేరకు అప్పటి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కావాలని అడిగిన వారందరికీ పని కల్పించాలన్నది ఈ పథకం ప్రధాన లక్ష్యంగా వచ్చింది. ఇక్కడి కరువు, వలసల పరిస్థితుల దృష్ట్యా అనంతపురం జిల్లాలోనే నార్పల మండలం బండ్లపల్లి గ్రామంలో ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్‌తోపాటు, యుపిఎ ఛైర్‌పర్సన్‌గానున్న సోనియాగాంధీ తదితరులు వచ్చి ఆరంభించారు. సరిగ్గా ఇప్పటికి 20 సంవత్సరాలు పూర్తయింది. ఈ 20 సంవత్సరాల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో చూసినప్పుడు రైతులు, వ్యవసాయ కూలీల స్థితిగతుల్లో చాలా మార్పు వచ్చిందనే చెప్పవచ్చు. కూలీలు గతంలోలాగా పని సొంత ఊళ్లో దొరకదన్న భయం లేదు. దీంతోపాటు కూలీ ధరను కూడా తానే నిర్ణయించే స్థాయికి వచ్చింది. ఆరంభంలో సుమారు ఏడు లక్షల మంది ఉపాధి హామీ కింద జాబ్‌కార్డులు కలిగుండటమే కాకుండా పనికొచ్చేవారు. ఇప్పుడు క్రమంగ ఆ సంఖ్యను పాలకులు తగ్గిస్తూ వచ్చారు. ప్రస్తుతం ఐదు లక్షల వరకున్నాయి. అయినా ఇది ఇప్పటికీ వ్యవసాయ కూలీలకు అండగా నిలుస్తుందని చెప్పడంతో ఎటువంటి సందేహం లేదు. అయితే కేంద్రంలోని ఇప్పటి బిజెపి ప్రభుత్వం దీని ఊసురు తీసే చర్యలు చేపడుతోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీన్ని సంస్కరిస్తామన్న పేరుతో పథకంతోపాటు, పేరులోనూ మార్పులు తీసుకొస్తోంది. ఇది సరైంది కాదని విపక్షాలు చెబుతున్నా బిజెపి, దానికి మద్దతుగానున్న కూటమి పార్టీలు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. దీన్ని గతంలోలాగానే కొనసాగించాలని వామపక్ష పార్టీలతోపాటు, వ్యవసాయ కార్మి క సంఘాలు మరోమారు ఆందోళనకు దిగుతున్నాయి. ఉపాధి



హామీ పథకం లేకపోతే అనంతపురం జిల్లా వంటి వెనుకబడిన ప్రాంతాలకు తీరని నష్టం జరుఉగుతందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని కూటమి ప్రజాప్రతినిధులు మాత్రం దీనిపై పెదవి విప్పడం లేదు. వ్యవసాయ కూలీల ఉపాధిని దెబ్బకొడుతున్న పట్టించుకోకపోవడంపై విమర్శలూ వ్యక్తమవుతున్నాయి.

జిల్లా కలెక్టర్ల సదస్సు అమరావతిలో రెండు రోజుల క్రితం జరిగింది. ఇందులో జిల్లా అభివృద్ధితోపాటు, కలెక్టర్ల ఆధ్వర్యంలో జరుగుతున్న పాలనాపరమైన చర్యలపైనా చర్చించడం జరిగింది. ఇందులో అనంతపురం జిల్లా కలెక్టర్ రెవెన్యూ రికార్డు డిజిటలైజేషన్‌లో తీసుకొస్తున్న మార్పులు చర్చనీయాంశమూ అయ్యాయి.

ప్రజాశక్తి
www.prajasakti.com

సుబ్బరాయసాగర్ డ్యాం పరిశీలన


అధికారులతో మాట్లాడుతున్న జెసి ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-పుట్లూరు

మండల పరిధిలోని సుబ్బరాసాగర్ డ్యాంను తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి శనివారం పరిశీలించారు. గతనెల క్రితం సుబ్బరాయ సాగర్ నుంచి పుట్లూరు చెరువుకు నీరు వదులుతుండగా గేట్లు పని చేయకపోయిన విషయం తెలిసిందే. దీంతో నీరంతా వృథాగా పోయింది. గతంలో తుంగభద్ర డ్యామ్ నిపుణులను పిలిపించి మరమ్మతులు చేయించినా గేటు మాత్రం పని చేయలేదు. ఈనేపథ్యంలో శనివారం గేట్లకు మరమ్మతులు కావడంతో జెసి పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ త్వరలో డ్యాంను నింపి పుట్లూరు, కోమటికుంట్ల, గరుచింతలపల్లి చెరువులను నింపాలని సూచించారు. తర్వాత మరమ్మతుల ఖర్చును జెసి ప్రభాకర్‌రెడ్డి హెచ్చెల్సీ అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు గోవర్ధనరాజు, కోమటికుంట్ల కులశేఖర్‌రెడ్డి, మడ్డిపల్లి శివారెడ్డి, వాసుదేవరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, వీరయ్య, రైతులు పాల్గొన్నారు.

'ఉపాధి'ని నిర్వీర్యం చేసే కుట్ర

22న వామపక్షాల ఆధ్వర్యంలో నిరసనలు



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జగదీష్

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

రాష్ట్రంలో అభివృద్ధి పనులతోపాటు ఉపాధి కార్మికులకు కడుపు నింపే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్ విమర్శించారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి ఏం సాధించారని నిలదీశారు. రాష్ట్ర విభజన అనంతరం ప్రతిఏటా రాష్ట్రానికి రూ.8వేలకోట్లు ఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులు వచ్చేవన్నారు. ఇందులో కూలీలు, పనిచేసే ఉద్యోగులకు వేతనాలు, ఇతర అభివృద్ధి పనులు జరిగేవన్నారు. ఈనేపథ్యంలో ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేయాలని చూడటం బాధాకరమన్నారు. ఉపాధి హామీ నిర్వీర్యానికి జరుగుతున్న కుట్రలపై ఈనెల 22న వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, సహాయ కార్యదర్శులు మల్లికార్జున, కె.రాజారెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, సహాయ కార్యదర్శి నరసింహులు, మండలాల కార్యదర్శులు ఆంజినేయులు, నాగరాజునాయక్, బుడెన్, తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న సిఐ కె.ఉమాదేవి

ప్రజాశక్తి-గుత్తి

భవిష్యత్తును నాశనం చేసే మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ సిఐ కె.ఉమాదేవి సూచించారు. శనివారం గేట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత చేతల్లోనే దేశాభివృద్ధి ఉందన్నారు. మాదకద్రవ్యాలు, దురలవాట్లకు లోనైతే సమాజంలో నైతిక విలువల కోల్పోతారన్నారు. విద్యార్థులు మంచిపౌరులుగా ఎదిగి స్వచ్ఛమైన సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. 'మీ గమ్యం మీ చేతుల్లోనే' అనే అంశంతో ముద్రించిన పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. అనంతరం సిఐ కె.ఉమాదేవిని కళాశాల యాజమాన్యం శాలువా కప్పి ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ వికె.పద్మావతమ్మ, ఎండి రఘునాథ్ రెడ్డి, డైరెక్టర్ శ్రీవాణి, ఎఇ ఇంతియాజ్ బాషా, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ సి.వెంకటనారాయణ, కానిస్టేబుళ్లు శివయ్య, జోనే పాల్, తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలి


వాహనదారులతో మాట్లాడుతున్న ఎఎస్పీ రోహిత్‌కుమార్-చౌదరి

ప్రజాశక్తి-యాడికి

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలని ఎఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి సూచించారు. ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు శనివారం యాడికిలో రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ బైకు ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా హెల్మెట్ ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎఎస్పీ మాట్లాడుతూ రోడ్డు నిబంధనలను పాటించడం ప్రతి పౌరుని బాధ్యత అఅన్నారు. భద్రతే ప్రధాన లక్ష్యంగా వాహనాలు నడపాలని సూచించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరిస్తే విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు. రైతులు తమ పొలాల్లోకి వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలన్నారు. మీరు సక్రమంగా వెళ్తున్నా ఎదుటి వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురి చేసే అవకాశముంటుందన్నారు. చిన్న ద్విచక్ర వాహనాలైనా హెల్మెట్ పెట్టుకోవడం సురక్షితమన్నారు. ఈకార్యక్రమంలో సిఐ శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


సమ్మేళనానికి హాజరైన పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి-శింగనమల

బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం వద్ద ఉన్న ఎస్‌ఆర్‌ఐటి కళాశాలలో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రెసిడెంట్ ఎం.రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ ఇంతమంది పూర్వ విద్యార్థులను చూడటం సంతోషంగా ఉందన్నారు. ఒక కళాశాల అభివృద్ధి విద్యార్థుల చేతుల్లోనే ఉంటుందన్నారు. పూర్వ విద్యార్థులు నూతన విద్యార్థులకు దిశానిర్దేశం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.బాలకృష్ణ, కళాశాల అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు ఆధ్వర్యంలో కమిషనర్ ఛాంబర్‌లో బైఠాయింపు


నిరసన తెలుపుతున్నసిఐటియు నాయకులు, కార్మికులు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో మృతిచెందిన, అనారోగ్యంలో మంచానికే పరిమితమైన వర్కర్ల కుటుంబీకుల్లో ఒకరికి ఉద్యోగాలు కల్పించాలని సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్ నారాయణ, ముత్తుజ, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు, మున్సిపల్ యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు గోపాల్, తిరుమలేశు డిమాండ్ చేశారు. ఈమేరకు మృతిచెందిన కార్మికుల ఫొటోలను పెట్టుకుని శనివారం స్థానిక కమిషనర్ ఛాంబర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్య విభాగంలో మూడేళ్లుగా చనిపోయిన కార్మికుల కుటుంబంలో వారి బిడ్డలకు ఉద్యోగం కల్పించాలని సిఐటియు పోరాటం చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడన్నారు. 60ఏళ్లు పూర్తయ్యాయని ఎలాంటి నోటీసు లేకుండా ఆప్కాస్ నుంచి తొలగించిన 9 మంది కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. నగర జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని, రెగ్యులర్ కార్మికులకు బకాయి సరెండర్ లీవులు చెల్లించాలని, యూనిఫారాలు, చెప్పులు, కొబ్బరి నూనె, సబ్బులు, మూడు నెలలకు ఒకసారి రక్షణ పరికరాలు, పనిముట్లు ఇవ్వాలని కోరారు. ఇందుకు కమిషనర్ బాలస్వామి స్పందిస్తూ మంత్రితో మాట్లాడి ఈనెలాఖరులోపు ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ. కోశాధికారి లక్ష్మీనరసమ్మ. సహాయ కార్యదర్శులు వరలక్ష్మి. మరియమ్మ. ఎర్రిస్వామి. శశింద్ర కుమార్. ఉపాధ్యక్షులు రాఘవ. పెన్నా నల్లప్ప జయరాం. రవి. శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమిష్టి కృషితోనే పరిశుభ్ర సమాజం

విప్ కాలవ శ్రీనివాసులు



విద్యార్థినితో చేతులను శుభ్రం చేయిస్తున్న విప్ కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి-రాయదుర్గం

ప్రజల సమిష్టి కృషితోనే పరిశుభ్ర సమాజం ఏర్పాటు సాధ్యమని విప్ కాలవ శ్రీనివాసులు చెప్పారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రాయదుర్గంలోని రాధాకృష్ణ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తిమ్మరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన 'ముస్తాబు' కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులకు పరిశుభ్రత ఆవశ్యకతను వివరించారు. స్వయానే కాలవ శ్రీనివాసులు ఓ విద్యార్థినితో సబ్బు ఉపయోగించి చేతులను శుభ్రం చేయించారు. అనంతరం విప్ మాట్లాడుతూ రాయదుర్గంలో అనేక ఏళ్లుగా కంపోస్టు యార్డులో 78 వేల మెట్రిక్ టన్నుల చెత్త నిల్వ ఉందన్నారు. తాను కలెక్టర్‌తో మాట్లాడి ఊడేగోళం వద్ద 10.2 ఎకరాల విస్తీర్ణంలో నూతన కంపోస్ట్ యార్డును త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. లెగసి వేస్ట్ మేనేజ్‌మెంట్ విధానం ద్వారా చెత్తను శుభ్రపరిచి చెత్త లేని రాయదుర్గం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. కాగా ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నప్పటికీ ఇప్పటికీ ప్లాస్టిక్ కవర్ల వినియోగం కొనసాగుతోందన్నారు. అరికట్టేందుకు మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇందులోఉ భాగంగా స్థానిక మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా బట్ట, జ్యూట్, పేపర్ కవర్లు, క్యారీ బ్యాగుల తయారీని ప్రోత్సహించి పురపాలక సంఘం ద్వారా మార్కెటింగ్ చేయిస్తామన్నారు. అనంతరం స్వచ్ఛాంధ్రపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు హనుమంతురెడ్డి, మున్సిపల్ వార్డు సభ్యులు ప్రశాంతి, పద్మజ, జ్యోతి, మున్సిపల్ ఇంజినీర్ సురేష్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రవీంద్ర, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పురుషోత్తం, వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటేశులు, మాజీ వార్డు సభ్యులు హనుమంతు, సంపత్‌కుమారి, భారతి, టిడిపి పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణమూర్తి, మాజీ అధ్యక్షుడు నాగరాజు, నాయకులు శంకర్, రాజశేఖర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో కాలవ

రాయదుర్గంలోని చర్చిలో శనివారం నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో విప్ కాలవ శ్రీనివాసులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా సేవ, ప్రేమ, దాతత్వాన్ని, మంచిని పెంచిన మహోన్నత వ్యక్తి క్రీస్తు అని కొనియాడారు.

విత్తనం వేశాక పంపిణీ చేస్తే ఎలా..?

'ఉపాధి' కింద గ్రావెల్ రోడ్లు వేయండి-మండల సమావేశంలో సభ్యుల నిలదీత


సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

ప్రజాశక్తి-యల్లనూరు

రబీ సీజన్ ప్రారంభ దశలో విత్తనం వేసిన తర్వాత పప్పుశనగ విత్తనాలు పంపిణీ చేయడం విడ్డూరంగా ఉందని జెడ్పిటిసి బోగతి ప్రతాప్‌రెడ్డి ప్రశ్నించారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో మండల అధ్యక్షులు గంగాదేవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా వ్యవసాయ శాఖపై చర్చకు రాగా జెడిటిసి బోగాతి ప్రతాప్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. రబీ సీజన్‌లో రైతులు రెండు దఫాలుగా పప్పుశనగ విత్తనాలు వేశారన్నారు. ఓసారి కుళ్లు తెగులు రావడంతో పంటను తొలగించి మరోసారి వేశారన్నారు. మరోవైపు వ్యవసాయ శాఖ సిబ్బంది అందుబాటులో ఉండరని, పిఎం కిసాన్ పథకం డబ్బుల కోసం రైతులు సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని మండిపడ్డారు. అలాగే రాత్రివేళ బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పిఎసిఛైర్మన్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయకుండా రైతులకు ఉపయోగపడేలా పనులు కల్పించాలన్నారు. ప్రస్తుత పరిస్థితిలో పొలాల్లో కూలి పనులకు రావాలంటే నడిచి వెళ్లి పరిస్థితి లేదన్నారు. కావున రైతుల పొలాలకు ఉపాధి చట్టాన్ని అనుసంధానం చేసి మట్టి రోడ్డు పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రమాదేవి, ఎంపిడిఒ కరుణసాగర్, డిప్యూటీ ఎంపిడిఒలు మనోహర్, వరప్రసాద్‌రావు మండల విద్యాశాఖ పరమేశ్వరరెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మండల స్థాయి అధికారులు, నరేంద్ర, రాజామణి, విద్యుత్ శాఖ అధికారులు, ఆర్‌అండ్‌బి జెఇ స్రవంతి, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ సుప్రజ, ఎంపిటిసిలు, సర్పంచులు కుళ్లాయప్ప నాయుడు, భాస్కర్‌రెడ్డి, నాగరాజు, జమాల్ పాల్గొన్నారు.

అట్టహాసంగా 'భాష్యం' జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్


స్పోర్ట్స్ మీట్‌కు హాజరైన అతిథులు

ప్రజాశక్తి-అనంతపురం

జిల్లాలోని భాష్యం విద్యాసంస్థలకు సంబంధించిన జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ శనివారం నగరంలోని పిటిసి మైదానంలో అట్టహాసంగా సాగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్రాంత అడిషనల్ ఎస్పీ మల్లికార్జునవర్మ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సర్వసాధారణమన్నారు. అన్నింటినీ సమానంగా స్వీకరించాలని పిలుపునిచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న భాష్యం విద్యాసంస్థలను అభినందించారు. భాష్యం విద్యాసంస్థల అనంతపురం-1 బ్రాంచ్ ప్రిన్సిపల్ బాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా, శారీరకంగా బలంగా ఉన్నప్పుడు మాత్రమే విద్యను సునాయాసంగా నేర్చుకుంటారన్నారు. భాష్యం విద్యాసంస్థల్లో విద్యను పూర్తి చేసుకునే రోజుకి విద్యార్థులను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్‌ఛైర్మన్ హనుమంతురావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్, జిల్లా జడివో రవివర్మ, ప్రణీత, అశోక్, జోత్స్న, సిబ్బంది పాల్గొన్నారు.

'ఉపాధి' పాత చట్టాన్ని పునరుద్ధరించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-శింగనమల

ఉపాధి హామీ చట్టంపై కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన విధానాలను రద్దు చేసి పాత చట్టాన్ని యథావిధిగా పునరుద్ధరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. శనివారం ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనంతపురంలో కలెక్టర్ ఓ.ఆనంద్, డ్వామా పీడీ సలీంబాషను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జి రామ్ జి పేరుతో తెచ్చిన కొత్త చట్టాన్ని రద్దు చేయాలన్నారు. పాత చట్టాన్ని పునరుద్ధరించి మరింత బలోపేతం చేయాలన్నారు. ఉపాధి హామీ చట్టానికి రూ.2లక్షల కోట్ల బడ్జెట్ నిధులు కేటాయించాలని, ఉపాధి పనులు కల్పించి వలసలను నివారించాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని, సంవత్సరంలో 200 రోజులు పరిధిలో కల్పిస్తూ రోజుకు రూ.600 కూలి పడేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, నాయకులు వెంకట, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

'ది మిర్రర్ ఆఫ్ ఎఫైర్' ఎగ్జిబిషన్ ప్రారంభం


ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీత

ప్రజాశక్తి-అనంతపురం

బెంగళూరు హైవే కక్కలపల్లి క్రాస్‌లోని ఆర్ కన్వెన్షన్ హాల్లో శనివారం ఏర్పాటు చేసిన 'ది మిర్రర్ ఆఫ్ ఎఫైర్' ఎగ్జిబిషన్‌ను ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రారంభించారు. ఈ సందర్భంగా అనంతపురం లాంటి ప్రాంతాల్లో అతివల కోసం గొప్ప ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసిన ఆర్గనైజర్ సుప్రజాను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఎగ్జిబిషన్ ఆర్గనైజర్లు సుప్రజ, అనూషా, తేజు, హర్షిత మాట్లాడుతూ తాము యూకెలో సాఫ్ట్‌వేర్ వృత్తిలో ఉన్న వృత్తి నైపుణ్యం, ఆధునికతను అనంత అతివలకు అందించాలనే సంకల్పంతో మొట్టమొదటిసారిగా కనీవినీ ఎరుగని రీతిలో ఎగ్జిబిషన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా నూతన వినూత్నమైన కాస్మోటిక్, గోల్డ్ ఆర్నమెంట్స్, డైమండ్స్, హ్యాండ్లూమ్స్ వంటి వివిధ రకాల ఐటమ్స్‌లను సుమారుగా 60 స్టాల్స్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ అవకాశాన్ని అతివలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ ప్రతినిధి, న్యాయవాది పరిటాల శైలజ, పలువురు మహిళలు పాల్గొన్నారు.

నేడు ఉచిత మెగా వైద్యశిబిరం


మాట్లాడుతున్న డివైఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-గుంతకల్లు

స్థానిక సిఐటియు కాలనీలో పీపుల్స్ హెల్త్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేయనున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సురేంద్రబాబు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక హంపిరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా ప్రజలు జబ్బుల పాలవుతున్నారన్నారు. ఈనేపథ్యంలో వైద్యం ఖరీదైన సరుకుగా మారిందన్నారు. సామాన్యులకు వైద్యం అందని ద్రాక్షలాగా మారిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పీపుల్స్ హెల్త్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే క్యాంపులో ఉచితంగా వైద్యపరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పీపుల్ హెల్త్ సొసైటీ నిర్వాహకులు సురేంద్రబాబు, రంగ, జయరాం, కార్తీక్, షేక్షా, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం సిటీ ఎన్జీవో అసోసియేషన్ ఎన్నికలు



ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన సభ్యులు

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని ఎపి ఎన్‌జిఒ భవన్‌లో శనివారం అనంతపురం సిటీ ఎపి ఎన్‌టిఒ అసోసియేషన్ ఎన్నికలు శనివారం ఏకగ్రీవంగా ముగిశాయి. ఎన్నికల అధికారిగా జిల్లా జాయింట్ సెక్రటరీ జి.మహేశ్వరరెడ్డి, సహాయ ఎన్నికల అధికారిగా జిల్లా కోశాధికారి ఏ.ప్రవీన్‌కుమార్, పరిశీలకులుగా జిల్లా సెక్రటరి డి.చంద్రమోహన్ వ్యవహరించారు. అధ్యక్షులుగా మనోహర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్‌బాబుతో పాటు 16 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మాధవ, జిల్లా అధ్యక్షులు బి.చంద్రశేఖరరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.రవికుమార్, జిల్లా ఉమెన్ వింగ్ ఛైర్మన్ ఎస్.జమీలాబేగం, తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య పాఠశాల విద్యార్థి ప్రతిభ


విద్యార్థినిని అభినందిస్తున్న ఎజిఎం సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

స్థానిక ఆదిమూర్తి నగర్‌లోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థి యక్కలూరు అమీనాతాజ్ స్కేటింగ్ ఇంటర్నేషనల్ లెవెల్ కాంపిటీషన్ అత్యంత ప్రతిభ కనబరిచి రెండు బంగారు, ఒక సిల్వర్ పతకాలను సొంతం చేసుకుంది. ఈమేరకు శనివారం స్థానిక పాఠశాలలో విద్యార్థినిని పాఠశాల ఎజిఎం సుబ్బారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఎజిఎం మాట్లాడుతూ శ్రీచైతన్య పాఠశాలల్లో చదువుతోపాటు విద్యార్థులను క్రీడల్లో కూడా ప్రోత్సహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా తమ పాఠశాలల విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో కూడా రాణిస్తున్నారన్నారు. అనంతరం అమీనాతాజ్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.శాంత, అనంతపురం ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ పూజ, ప్రైమరీ ఇన్‌ఛార్జి దీప, ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జి బత్తూల్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

ఆర్‌డిటి మహిళా విభాగం డైరెక్టర్ విశాలఫెర్రర్


బ్యాంకును ప్రారంభిస్తున్న ఆర్‌డిటి మహిళా విభాగం డైరెక్టర్ విశాలఫెర్రర్

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆర్డీటీ మహిళా విభాగం డైరెక్టర్ విశాలఫెర్రర్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని సముద్రసిరి మహిళా కో-ఆపరేటివ్ బ్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుక్కరాయసముద్రం, శింగనమల మండలాలకు చెందిన మహిళలు సముద్ర సిరి మహిళా కోఆపరేటివ్ బ్యాంకు ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమన్నారు. ఈ బ్యాంకు నుంచి మహిళలు తమ పొదుపు, లావాదేవీలు నిర్వహించుకుని లాభాల బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ రీజినల్ డైరెక్టర్ లక్ష్మణ్‌రావు, ఏరియా టీమ్ లీడర్లు, రీజినల్ ఇంజనీర్ జ్యోతి, ఎస్‌టిఎల్ అనిత, బుక్కరాయసముద్రం ఎటిఎం సుధాకర్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు అమర్నాథ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వన్నూరుస్వామి, కౌన్సిలర్ స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

రెండు చుక్కలతో నిండు జీవితం



పెద్దవడుగూరులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది, విద్యార్థులు

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

చిన్నారులు అందరికీ రెండు పోలియో చుక్కలు వేయించడం ద్వారా నిండు జీవితాన్ని ప్రసాదిస్తామని వైద్యులు పుష్పలత సూచించారు. శనివారం మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్లలోపు చిన్నారులందరికీ చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎవి.సుధాకర్‌బాబు, సిహెచ్ఒ వెంకటలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాసులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ : మండల పరిధిలోని కొలగానహళ్లి గ్రామంలో విద్యార్థులు పల్స్ పోలియోపై శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శింగనమల : మండల పరిధిలోని తరిమెల పిహెచ్‌సి వైద్యాధికారి శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో పల్స్ పోలియోపై శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పల్స్‌పోలియో కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు.

నార్పల : పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ యామియా భూషణ్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సున్నా నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ బాలాజీ, సూపర్‌వైజర్ ఆకులప్ప, ఎఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీలు

గుత్తి : పట్టణంలో శనివారం మున్సిపల్ అధికారులు పల్స్ పోలియో, ప్లాస్టిక్ సంపూర్ణ నిషేధంపై శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రారంభైన ర్యాలీ ఎన్టీఆర్ సర్కిల్, గాంధీ చౌక్ మీదుగా రాజీవ్ గాంధీ సర్కిల్ వరకు కొనసాగింది. అక్కడ మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ పి.రాంబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్ పి.మహబూబ్ బాషా,ఆర్ఓ సతీష్ కమలాకర్,ఎఇలు గోవిందప్ప, హరికిరణ్, మెప్మా టిఎంసిలు శ్రీనివాసరెడ్డి చంద్రశేఖర్, సిఓ షరీఫ్, అమర్నాథ్, అయేషా, రమ్యతేజ, తదితరులు పాల్గొన్నారు. అలాగే బేతాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ దేవేంద్ర నాయక్ ఆధ్వర్యంలో గుత్తిలో పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


నార్పలలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

యల్లనూరు : పల్స్ పోలియో చుక్కలతో పిల్లలకు ఆరోగ్య రక్షణ కల్పించాలని వైద్యులు లోకేశ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఇందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.

బుక్కరాయసముద్రం : పల్స్ పోలియో కార్యక్రమంపై శనివారం మండలకేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ మోహన్‌రావు, పిహెచ్ఎన్ సుజాత, సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, జానీ రాజ్, హెల్త్ అసిస్టెంట్ ధనుంజయ శివానంద, ఆదినారాయణమ్మ, లక్ష్మీదేవి, ఎంపిపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలముద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

పామిడి : నేడు చేపట్టనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎద్దులపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా 0 నుంచి ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలని కోరారు.





ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

ప్రతి చిన్నారికీ పోలియో చుక్కలు

కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

జిల్లా వ్యాప్తంగా ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదేళ్లలోపు చిన్నారులందరికీ వందశాతం పోలియో చుక్కలు వేయాలని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ వైద్యాధికారులు, సిబ్బందికి సూచించారు. పల్స్‌పోలియో కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో శనివారం జిల్లా కేంద్రం ఎనుములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి గణేష్ సర్కిల్ వరకు నిర్వహించిన పల్స్ పోలియో అవగాహన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల్లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని స్పష్టం చేశారు. పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. శ్రీ సత్యసాయి జిల్లాలో 5 సంవత్సరాల లోపు 2,11,391 చిన్నారులు ఉన్నారని వారందరికీ పోలియో చుక్కలు వేయించాలన్నారు. జిల్లావ్యాప్తంగా 2037 పోలియో బూత్‌లు, 8140 మంది సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డిసెంబర్ 22, 23వ తేదీల్లో ఇంటింటి సర్వే నిర్వహించి, పోలియో చుక్కలు వేయని వారికి ఇళ్ల వద్దనే చుక్కలు వేయించాలన్నారు. ఈ ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.ఫైరోజాబేగం, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ కె.సురేష్ బాబు, ఆర్డీవో సువర్ణ, స్థానిక వైద్యాధికారులు డాక్టర్ నాగదుర్గ, డాక్టర్ భవ్య యాదవ్, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





చౌళూరు చెరువు నుంచి జెసిబిలు ట్రాక్టర్లతో తరలిస్తున్న మట్టి

అనుమతుల్లేకుండా మట్టి తరలింపు

గ్రామస్తులు ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి- హిందూపురం

అధికారుల అనుమతులతో పంట పొలాలకు మాత్రమే వినియోగించాల్సిన చెరువు మట్టిని అక్రమంగా కొందరు తరలిస్తున్నారు. ట్రాక్టర్లు, జెసిబిలను ఏర్పాటు చేసి మట్టిని తరలిస్తున్నా అడిగే నాథుడు కరువయ్యారు. హిందూపురం మండలంలోని చౌళూరు చెరువు నుంచి ప్రతి రోజూ జెసిబి, ట్రాక్టర్ల ద్వారా మట్టిని ప్రయివేటు వ్యక్తులు ఇష్టారాజ్యంగా తరలిస్తున్నారు. బహిరంగంగానే తరలింపు వ్యవహారం జరుగుతున్నా ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుండడంపై పలు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతి రోజూ జెసిబితో తోడి ట్రాక్టర్ ట్రిప్‌కు రూ.600 చొప్పున అమ్ముకుంటున్నారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. నిరంతరాయంగా మట్టి తోడడంతో చెరువులో ఎక్కడికక్కడ భారీగా గోతులు ఏర్పడుతున్నాయి. వానకాలం వస్తే ఈ గుంతల్లో గ్రామస్తులు, పశువులు పడే ప్రమాదం ఉందని గ్రామీణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువులో సాగిస్తున్న మట్టి దందాపై అధికారులకు చెప్పినా ఎవరూ చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మట్టి అమ్ముకునేందుకు అనుమతులు తీసుకోకుండా, ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించకుండా మట్టి మాఫియా లక్షలు ఆర్జిస్తున్నారు. ఇదే గ్రామ సమీపంలో ఉన్న పెన్నా నదిలో రాత్రింబవళ్లు ట్రాక్టర్లతో ఇసుకను కూడా తరలిస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున ఇసుక, మట్టి తరలిస్తున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువు మట్టి తరలింపునకు అడ్డుకట్ట వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

డ్రగ్స్‌తో జీవితాలు నాశనం

ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ



ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ

ప్రజాశక్తి-కదిరి అర్బన్

గంజాయి, డ్రగ్స్‌తో జీవితాలు నాశనం అవుతాయని ప్రతి ఒక్కరూ దీనిని దూరంగా ఉండాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ సతీష్‌కుమార్ తెలియజేశారు. కదిరి పట్టణంలో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా 'డ్రగ్స్ బారిన పడకండి.. డ్రగ్స్ వద్దు బ్రో' అని ప్లే కార్డు చేతపట్టి విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితం చాలా విలువైనదన్నారు. మాదక ద్రవ్యాలు జోలికెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్-ఫ్రీ ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, సిఐ నారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, తహశీల్దార్ మురళీకృష్ణ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, వాల్మీకి పాఠశాల నిర్వాహకులు అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

22న జాతీయ విద్యా విధానంపై సదస్సు

ప్రజాశక్తి- హిందూపురం

హిందూపురం పట్టణంలోని ఎన్ఎస్‌పిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈనెల 22వ తేదీన సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డా॥ఎం.ప్రగతి తెలిపారు. జాతీయ విద్యా విధానం - 2020 ఉన్నత విద్యా రంగంలో మార్పులు, డిగ్రీ కళాశాలల్లో సింగిల్ మేజర్ కోర్సులు, ఆన్ లైన్ అడ్మిషన్ల ప్రక్రియ అనే అంశాల గురించి జిల్లాలోని జూనియర్ కళాశాల అధ్యాపకులకు ఒకరోజు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య డైరెక్టర్ డా॥నారాయణ భరత్ గుప్తా ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి, ఉన్నత విద్య ప్రాంతీయ సంచాలకులు డా॥జి.రవీంద్రనాథ్, శ్రీ సత్య సాయి జిల్లా డిఐఇఒ ఎన్.చెన్నకేశవ ప్రసాద్, కదిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హాజరవుతున్నారన్నారు. నూతన విద్యా విధానం ప్రకారం డిగ్రీ కోర్సుల్లో ప్రవేశపెట్టిన సింగిల్ మేజర్ సబ్జెక్టులో చేరబోయే విద్యార్థులకు సలహాలు సూచనలు ఇచ్చేందుకు కావాల్సిన అవగాహన కోసం అధ్యాపకులకు ఈ వర్క్‌షాప్ ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. జిల్లాలోని జూనియర్, ఒకేషనల్, మోడల్ కాలేజ్, కేజీబీవీ, రెసిడెన్షియల్ కళాశాలల నుంచి అధ్యాపకులు హాజరై, వర్క్ షాప్‌ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సింగిల్ మేజర్‌పై నిష్ణాతులైన అధ్యాపకులు డా॥జితేంద్ర, డా॥డివి.చలపతిలు హాజరై అవగాహన కల్పిస్తారన్నారు. ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు సహకరించి, ప్రతి కళాశాలకు ఇద్దరు చొప్పున అధ్యాపకులను కార్యక్రమానికి హాజరయ్యేలా అనుమతించాలని సూచించారు.

ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలిద్దాం

ప్రజాశక్తి-పరిగి

ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న ప్లాస్టిక్‌ను నిర్మూలించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిఓ రామకృష్ణ తెలిపారు. పరిగి మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. ప్రభుత్వ వైద్యులు స్వరూప రెడ్డి మాట్లాడుతూ ఆదివారం నాడు జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అన్ని గ్రామాల్లో ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రెడ్డప్ప, ఎంఇఒ లక్ష్మీదేవి, శేషాచలం పాల్గొన్నారు.

బాల్యవివాహాలు నేరం

ప్రజాశక్తి-నంబులపూలకుంట

బాల్య వివాహాలను నేరమని, వీటిని ప్రోత్సహించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఐసిడిఎస్ అధికారులు తెలియజేశారు. శనివారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో పదోతరగతి విద్యార్థినులకు బాల్య వివాహలపై జరిగే అనర్థాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ బాలికలు 18 సంవత్సరాలు నిండిన తరువాతనే వివాహం చేసుకోవాలని సూచించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నరసమ్మ, ఎస్ఐ రెహానా, మహిళా పోలీస్ ఉన్నారు.

సమన్వయంతో పనిచేయండి

ప్రజాశక్తి -నంబులపూలకుంట

గ్రామ సచివాలయ సిబ్బంది అందరూ కలసికట్టుగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో స్వమిత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని ఎంపీడీవో పార్థసారథి తెలియజేశారు. శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ సిబ్బందికి ఇరవై ఏడు రకాల అంశాల పనులను ప్రభుత్వం వారికీ కేటాయించిందను తెలిపారు. వీటన్నిటిని సిబ్బంది కలిసి కట్టుగా పని చేసినప్పుడే మండలం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు మాధవరెడ్డి, దేవదర్శన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, విఆర్ఓలు పాల్గొన్నారు.

రేపు ప్రజా సమస్యల పరిష్కారవేదిక

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

ధర్మవరం ఆర్డీవో కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో మహేశ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో డివిజన్‌లోని అన్ని శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించాలని తెలియజేశారు.

ధర్మవరం ఆర్డీవో కార్యాలయంలో స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని ఆర్డీవో మహేష్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలను తెలియజేశారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి స్టీల్ వాటర్ బాటిళు పంపిణీ చేశారు.

ప్రయివేటు బస్సులపై చర్యలు

ప్రజాశక్తి-కదిరి టౌన్

కదిరి పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న ప్రయివేటు బస్సులపై అధికారులు చర్యలు తీసుకున్నారు. కదిరి బెంగుళూరు మధ్య తిరుగుతున్న ఎస్ఎల్ఎన్ బస్సుల రికార్డులను రవాణా శాఖ అధికారులు శనివారం పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా సమయపాలన పాటించకుండా తిరుగుతున్న బస్సులపై చర్యలు తీసుకున్నారు. రూ.65వేల అపరాధ రుసుం విధించి కేసులు నమోదు చేసినట్లు రవాణా శాఖ అధికారులు తెలిపారు.



రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ వాహనాలు కీలకం : ఎస్పీ

ఎమ్మెల్యే కందికుంట-దాతల సహకారంతో వాహనాలు, డ్రోన్లు అందజేత

ప్రజాశక్తి-కదిరిటౌన్



స్కార్పియోను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కందికుంట, ఎస్పీ సతీష్‌కుమార్

ప్రజల శాంతి భద్రతలను సమర్థవంతంగా పరిరక్షించడంలో పోలీస్ వాహనాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ తెలిపారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సొంత నిధులు, దాతల సహకారంతో రూ. 1.03 కోట్లతో సమకూర్చిన 8 వాహనాలు, రూ. 8 లక్షలతో కొనుగోలు చేసిన 2 డ్రోన్లకు శనివారం పట్టణంలోని ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం వాటిని ఎస్పీ ద్వారా పోలీస్‌శాఖకు అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకోవడానికి వాహనాలు ఎంతో అవసరమన్నారు. గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి అందే ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి సమస్యలు పరిష్కరించాలంటే పోలీస్ వాహనాలు కీలకమన్నారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సహకారంతో రూ. 1.11 కోట్ల విలువ చేసే 8 వాహనాలు, 2 డ్రోన్లు పోలీస్ శాఖకు అందించడం హర్షణీయమన్నారు. ఎమ్మెల్యే, దాతలకు ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. డ్రోన్లు నిఘా, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో కీలకంగా ఉపయోగపడతాయన్నారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ కోరిన వెంటనే నా మిత్రులైన పలువురు పారిశ్రామికవేత్తలు సిఎస్ఆర్ నిధులు అందించారని, ఆ నిధులతో వాహనాలు, డ్రోన్లు కొనుగోలు చేసి పోలీస్ శాఖకు అందించానన్నారు. భవిష్యత్తులో కూడా పోలీస్ శాఖకు అన్ని విధాలా సహకరిస్తామని తెలిపారు. కదిరి పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని, దాన్ని పూర్తిగా నియంత్రించేందుకు అవసరమైన సహకారం అందిస్తామన్నారు. కదిరిని స్మార్ట్ టెంపుల్ టౌన్‌గా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ సమన్వయంతో పని చేయాలని ఎస్పీని కోరారు. ఇటీవల పట్టణంలో చోరీలకు పాల్పడిన మధ్యప్రదేశ్‌కు చెందిన రెండు గ్యాంగులను పట్టుకోవడంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషించిందని ఎమ్మెల్యే అభినందించారు. మిగిలిన నేరాలను పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం తరఫున తాము ముందుండి అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎస్పీ జిల్లా పోలీసుల తరఫున ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, దాతలను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎఎస్పీ అంకిత సురాని, డీఎస్పీ శివన్నారాయణస్వామి, సిఐలు నారాయణరెడ్డి, నాగేంద్ర, నిరంజన్‌రెడ్డి, ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు, దాతలు, తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రఘువీరారెడ్డి

"షేక్ మదీనా" పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి- హిందూపురం

అల్లూరికి అండగా నిలిచిన "ఫజులుల్లా ఖాన్ - షేక్ మదీనా" పుస్తకాన్ని శనివారం కేంద్ర కాంగ్రెస్ కమిటీ సభ్యులు, మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి ఆవిష్కరించారు. రఘువీరా రెడ్డి స్వగ్రామం నీలకంఠాపురంలో శనివారం జరిగిన కార్యక్రమంలో భారతీయ తెలుగు సాహిత్య అకాడమీ అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో దళిత హక్కుల పరిరక్షణ సమితి దండోరా హనుమంతు అధ్యక్షతన రచయిత సయ్యద్ నసీర్ అహ్మద్ రచించిన అల్లూరికి అండగా నిలిచిన ఫజులుల్లా ఖాన్ - షేక్ మదీనా పుస్తకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో సామాజిక నాయకులు హనుమంత రాయుడు. రంగప్ప, ముస్లిం మైనార్టీ నాయకులు వసీఫ్ బేగ్, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ బానిస సంకెళ్ల ఛేదించడానికి పోరాడిన అల్లూరి సీతారామరాజుకు వెన్నుదన్నుగా నిలిచి అల్లూరి సీతారామరాజుకు తుపాకీ గురిపెట్టడం, తుపాకీ కాల్చటం నేర్పిన గురువు షేక్ మదీనా గురించి తెలిపారు. పుస్తకావిష్కరణ అనంతరం మత సామరస్యం పరమత సహనం గురించి చర్చించారు.

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి- హిందూపురం

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని రహమత్ పురంలో స్వచ్ఛ ఉత్సవం, సఖీ సురక్ష కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షురాలు 11వ వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి, టిడిపి మహిళా నాయకురాలు విజయలక్ష్మి, 13వ వార్డు కౌన్సిలర్ సునీతమ్మ, వార్డు ఇన్‌ఛార్జి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ప్రజల కోసం అనునిత్యం పాటు పడుతూ అభివృద్ధి కొరకు కషి చేస్తున్నారని పేర్కొన్నారు. అందులో భాగంగా సఖి సురక్ష కార్యక్రమంలో ద్వారా మహిళల ఆరోగ్యాన్ని దష్టిలో ఉంచుకుని 35 ఏళ్ల దాటిన మహిళలకు ఉచితంగా వైద్య పరీక్షలు అందించడం చాలా సంతోషకరమని తెలియజేశారు. అనంతరం స్వచ్ఛ ఉత్సవం ర్యాలీ, నాన్ ప్లాస్టిక్ హ్యాండ్ బ్యాగ్ ఎగ్జిబిషన్‌ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, మెప్మా అధికారులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం - జాతీయ రహదారిపై రంధ్రం

ప్రజాశక్తి-పరిగి



బ్రిడ్జిపై ఏర్పడ్డ పగుళ్లు



రోడ్డు మీద ఏర్పడ్డ గుంత

అభివృద్ధికి ప్రతీకలుగా నిలిచే జాతీయ రహదారులు నేడు కాంట్రాక్టర్ల ధన దాహంతో ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. కోట్లాది రూపాయలతో నిర్మించే జాతీయ రహదారులను కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా, అతి నాసిరకంగా నిర్మించి సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో రహదారులు దెబ్బతిని వాహనదారుల గుండెల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. విషయానికి వస్తే పరిగి మండలానికి వరంగా మారిన కొడికొండ చెక్‌పోస్ట్-సిరా జాతీయ రహదారి-544 ఊటకూరు సమీపంలో ఉన్న బ్రిడ్జి వద్ద ఒక్కసారిగా కుంగిపోయింది. అంతేకాకుండా ఆ ప్రాంతంలో పెద్ద రంధ్రం పడటంతో ఒక్కసారిగా అప్రమత్తమైన స్థానికులు ఈ ప్రాంతంలో ప్రమాద సూచికలు ఏర్పాటు చేశారు. దీంతో ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ఇటు స్థానికులు, అటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అలాగే కాంట్రాక్టర్‌కు సమాచారం ఇవ్వడంతో దిద్దుబాటు చర్యలు చేపట్టారు. ఈ సంఘటనపై మండల వ్యాప్తంగా ఎస్ఆర్‌సి కాంట్రాక్టర్ పనితీరుపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి నిర్లక్ష్య నిర్మాణాలపై జాతీయ నిబంధనలు, నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో "ముస్తాబు"

ప్రజాశక్తి- హిందూపురం

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతోపాటు ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరిరక్షించుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ డిఈ రమేష్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి గంగప్ప పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో "ముస్తాబు" కార్యక్రమాన్ని నిర్వహించారు. హిందూపురం పట్టణంలోని దుర్గాబాయి దేశ్ ముఖ్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం నూతనంగా చేపట్టిన ముస్తాబు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంఇఒ హెచ్ గంగప్ప అధ్యక్షతన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే పిఏ వీరయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి గదిలో ముస్తాబు కార్నర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో అద్దం, దువ్వెన, నెయిల్ కట్టర్, సోపు, పౌడర్ తదితర వాటిని అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజూ ఐదు నిమిషాలు తరగతి ఉపాధ్యాయులు పరిశీలిస్తారని, ప్రతి తరగతిలో ఇద్దరు లీడర్లు ఉంటారని, బాగా పరిశుభ్రంగా దుస్తులు, బూట్లు, కటింగ్ నేయిల్ కట్టర్ అన్ని ఉన్నవారికి ముస్తాబు స్టార్స్‌గా గుర్తించి ప్రదర్శిస్తారని చెప్పారు. కార్నర్‌లో పాటించాల్సిన విధానాలు, నియమాలు చార్ట్‌పై ప్రదర్శించబడతాయని తెలిపారు. వీటిని ప్రతిరోజు పరిశీలించడం జరుగుతుందని, వారానికి ఒకసారి సమీక్ష నిర్వహించి, నెలకు ఒకసారి అప్ లోడ్ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సూర్యనారాయణ, ఐఈఆర్‌పిలు లలితా, నందిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఉపాధి'ని దూరం చేయొద్దు

ప్రజాశక్తి-తనకల్లు

కూలీలకు అండగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చొద్దని సిపిఎం నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. తహశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి శివన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధిని నిర్వీర్యం చేసే చర్యలు తీసుకుంటోందన్నారు. గ్రామాల్లో పేదలకు ఉపాధి పనులు ఆసరగా ఉన్నాయన్నారు. అలాంటి పథకాన్ని దూరం చేయాలనుకోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్.జగన్ మోహన్, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

పెన్నులు, నోటుపుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి -నంబులపూలకుంట

మండల పరిధిలోని మన్యంవారిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆ గ్రామానికి చెందిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అభిమాని రమణయ్య పెన్నులు, పుస్తకాలను శనివారం పంపిణీ చేశారు. 27 మంది విద్యార్థులకు వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపాల్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

ఉపాధి హామీ చట్టం ముద్దు.. కొత్త బిల్లు వద్దు

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జీవో ప్రతులు దహనం

ప్రజాశక్తి-పెనుకొండ

ఉపాధి హామీ చట్టం స్ఫూర్తిని కేంద్ర ప్రభుత్వం దెబ్బ తీసిందని ప్రజా సంఘాల నాయకులు మండిపడ్డారు. వ్యవసాయ కూలీలకు నష్టం కల్గించేలా మోడీ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన విబిజి ఆర్ఎంజి(వికసిత భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవిక మిషన్) జీవో ప్రతులను శనివారం ఎపి రైతుసంఘం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ సర్కిల్ వద్ద దహనం చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి, సిఐటియు జిల్లా నాయకులు నాగరాజు, బాబావలి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటరాముడు, నారాయణ మాట్లాడు తూ 2005 ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పీక నొక్కి మహాత్మగాంధీ పేరు మార్పు చేసిందన్నారు. పేదల హక్కులను కాలరాసే 2025 ఉపాధి బిల్లును ఉపసంహరించుకోవాలన్నారు. దేశంలో గ్రామీణ నిరుద్యోగం, పెరుగుతున్న పేదరికం, వ్యవసాయ సంక్షోభం దృష్టిలో పెట్టుకొని గ్రామీణ పేదలకు పట్టెడన్నం పెట్టడానికి వామపక్ష పార్టీల ఒత్తిళ్లతో గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలులోకి వచ్చిందన్నారు. చట్టంలో ఉన్న కీలక అంశాలను, చట్టానికి గుండెకాయ లాంటి క్లాజులను తొలగించి ఉపాధి చట్టాన్ని నీరుగార్చుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వంద రోజుల నుంచి 125 రోజులు పని దినాలు పెంచుతున్నామని కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తోందని, అయితే గ్రామీణ పేదలు కోరినప్పుడు కాకుండా ప్రభుత్వం నోటిఫై చేసిన ప్రాంతాల్లో 60 రోజులు ఉపాధి పని చేయడానికి వీలు లేదని చట్టాన్ని మార్చి వేసిందన్నారు. నిధులు పెంచాలని గ్యారెంటీ లేని ఈ చట్టాన్ని పథకంగా మార్చి చట్టం స్ఫూర్తిని దెబ్బ తీసిందన్నారు. కేంద్రం వాటా 90 శాతం, రాష్ట్రం వాటా 10 శాతం ఉండేదని, సవరించిన బిల్లులో రాష్ట్రం వాటా 40శాతానికి పెంచి రాష్ట్రంపై భారం వేసిందన్నారు. వ్యవసాయ కార్మికులకు నష్టదాయకమైన కొత్త జీవో ప్రతులను దహనం చేశామని వివరించారు. ఉపాధి హామీ చట్టాన్ని యధాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేకపోతే వ్యసాయ కార్మికులను ఏకం చేసి పోరాటాలు ఉధృతం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఫకృద్దీన్, మున్సిపల్ కార్మికులు, సిఐటియు నాయకులు నరసింహ, హబీబ్, తదితరులు పాల్గొన్నారు.


సోమందేపల్లిలో డిప్యూటీ తహశీల్దార్ రెడ్డి శేఖర్‌కు వినతి పత్రం ఇస్తున్న ప్రజాసంఘాల నాయకులు

సోమందేపల్లి : '2005 మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ముద్దు-2025 కొత్త బిల్లు వద్దు' అంటూ వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, కెవిపిఎస్, చేనేత, కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిఐటియు మండల సహాయ కార్యదర్శి నాగభూషణ అధ్యక్షతన స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ రెడ్డి శేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. వ్యకాసం జిల్లా కమిటీ సభ్యులు పెద్దన్న మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన బిల్లు చట్టమైతే ఉపాధి హామీ చట్టం తల లేని మొండెంగా తయారవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని ఎందుకు రద్దు చేయబోతు న్నారని..? ప్రశ్నించారు. ఇప్పటి వరకూ పంచాయతీలు ప్రధాన పాత్ర ఉండేదని, ఇకపై అన్ని అధికా రాలు కేంద్రానికి ఉంటాయన్నారు. చివరకు సోషల్ ఆడిట్ కూడా మనుషులు కాకుండా టెక్నాలజీతో చేస్తామని ప్రభుత్వం చెబుతుందని దీని వల్ల ఎవరికి ఉపయోగం అని నిలదీశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రంగప్ప, నాయకులు లక్ష్మీనారాయణ, హనుమయ్య, బోయ వెంకటేష్, సిఐటియు జిల్లా నాయకులు కొండా వెంకటేశులు, మండల నాయకులు రవి, కల్లుగీత కార్మిక సంఘం మండల నాయకులు ఈడిగ రామకృష్ణ, చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మాబు, జింకా నాగరాజు, కెవిపిఎస్ మండల నాయకులు గోవిందప్ప, కేతగాని చెరువు రామాంజినేయులు, ఐద్వా మండల నాయకులు హనుమక్క, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు ఊటుకూరు కిష్ట, చేనేత కార్మిక సంఘం మండల నాయకులు సుధాకర్, మండ్లి శీన, అన్వర్, కుమ్మర కిష్టప్ప, ఈడిగ నాగరాజు, ఈడిగ విశ్వనాథ్, గాజుల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


పెనుకొండలో జీవో ప్రతులు దహనం చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

'ఉపాధి'ని నీరుగార్చే కుట్ర : కాంగ్రెస్

ప్రజాశక్తి-మడకశిర టౌన్



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సుధాకర్

పేద ప్రజలకు వరంలా ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నీరు గార్చేందుకు కుట్ర పన్నిందని కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే సుధాకర్ దుయ్యబట్టారు. ఆయన శనివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో కరువు కాటకాలతో అలమటిస్తూ వలసలు వెళ్తున్న నేపథ్యంలో 2006 ఫిబ్రవరి 2వ తేదీ అప్పటి యుపిఎ ప్రభుత్వం ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్, యుపిఎ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ, అప్పటి సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జిల్లాలోని బండ్లపల్లి గ్రామంలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించి ప్రత్యేక చట్టం చేశారన్నారు. వలసలను నివారించేం దుకు చేసిన ఈ చట్టంలో పని అడిగిన 15 రోజుల్లోనే పని కల్పించడం, సమాన పనికి సమాన వేతనం ఇచ్చేలా చట్టాలు చేశారన్నారు. ప్రతి వ్యక్తికి వంద రోజులు పని కల్పించి వారం లోపే వేతనం ఇచ్చేలా చట్టం తీసుకొచ్చి శ్రమజీవులకు ఉపాధి కల్పించారన్నారు. ఈ చట్టం పండ్ల తోటల పెంప కం, గ్రామీణ రహదారుల నిర్మాణం, నీటి గుంటల నిర్మాణం, గ్రామాల అభివృద్ధికి ఎంతో ఉపయోగప డిందన్నారు. అలాంటి చట్టం పేరును మోడీ ప్రభుత్వం మార్చి నీరుగార్చేందుకు పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టిందన్నారు. వంద రోజుల పనిపై సైతం చర్చించలేదన్నారు. జిల్లా నాయకులతో మంగళవారం బండ్లపల్లిలో సమావేశం ఏర్పాటు చేసి రాబోవు రోజుల్లో ఉపాధి చట్టంపై విడతలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, దీన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మేధావులు ముందుకు రావాలన్నారు. సమావేశంలో పార్టీ మండల కన్వీనర్ మంజునాథ్, పట్టణ కన్వీనర్ బాబుప్రసాద్, న్యాయవాది గోపి పాల్గొన్నారు.


పెనుకొండ మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన చేపట్టిన ప్రజాసంఘాల నాయకులు

సిఐటియు జాతీయ మహాసభను జయప్రదం చేద్దాం

ప్రజాశక్తి-గోరంట్ల

డిసెంబర్ 31 నుంచి జనవరి 4వతేదీ వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేద్దామని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. మహాసభల నిర్వహణ కోసం శనివారం గోరంట్లలో విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. కార్మికులు, ప్రజా సంఘాలు, సిఐటియు, వ్యకాసం నాయకులు, ఆశా వర్కర్లు స్థానిక హోటళ్లు, దుకాణాలు, కార్యాలయాలకు వెళ్లి విరాళాలు సేకరించారు. మొత్తం రూ. 10,725 వచ్చిందని, ఈ మొత్తాన్ని మహాసభల ఏర్పాట్లకు రాష్ట్ర కేంద్రానికి పంపనున్నట్లు సిఐటియు నాయకులు వెల్లడించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పెదబల్లి బాబా, సహాయ కార్యదర్శి పైపల్లి గంగధర్, వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ విశాఖపట్నంలో జనవరి 4వ తేదీ జరిగే కార్మిక ప్రదర్శన, బహిరంగ సభకు మండల వ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం కుటుంబాలతో సహా హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పని గంటల పెంపుతో కార్మికులు తీవ్ర ఒత్తిడి, అనారోగ్యాలకు గురి కావాల్సి వస్తుందన్నారు. కావున కేంద్ర ప్రభుత్వం 4 నూతన లేబర్ కోడ్స్ అమలును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి రామచంద్ర, ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు సాంబశివ, జిల్లా ఉపాధ్యక్షురాలు ముంతాజ్ వెంకటేష్, ముత్యాలు, రాధిక, గౌస్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు, వ్యకాసం ఆధ్వర్యంలో విరాళాలు సేకరణ


సిఐటియు ఆధ్వర్యంలో విరాళాలు సేకరిస్తున్న నాయకులు



విద్యార్థులకు మోడల్ పేపర్లు పంపిణీ చేసిన దాతలు, యుటిఎఫ్ నాయకులు

కొత్తచెరువులో 23న జాబ్‌మేళా

ప్రజాశక్తి-కొత్తచెరువు

ఈ నెల 23వ తేదీ కొత్తచెరువులోని శివ సాయి డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి హరికృష్ణ తెలిపారు. ముందుగా ఆయన కళాశాల ఆవరణలో టిడిపి నాయకులతో కలిసి జాబ్‌మేళా పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. ఆయన మాట్లాడుతూ జాబ్‌మేళాలో 20 ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయన్నారు. పదో తర గతి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా పూర్తి చేసి 18 నుంచి 35 ఏళ్ల లోపు ఉన్న యువతీ, యువకులు అర్హుల న్నారు. సర్టిఫికెట్ల జిరాక్సులు, ఆధార్ కార్డు, రెండు ఫొటోలతో హాజరు కావాలన్నారు. ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు రూ. 10వేల నుంచి రూ. 25 వేల వేతనం ఇస్తారన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శివసాయి కళాశాల కరస్పాం డెంట్ శేషప్ప, వేణుగోపాల్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జాకీర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాకేష్, టిడిపి నాయకులు ఎస్.శ్రీనివాసులు, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల ప్రతిజ్ఞ

ప్రజాశక్తి-గుడిబండ

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అందులో తహశీల్దార్ శ్రీధర్, ఎంపీడీవో కేశవరెడ్డి, ఈవోఆర్‌డి నాగరాజు నాయక్, హెచ్ఎం గోవిందప్ప, ఎంఈఒ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. తహశీల్దార్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు పరిశుభ్రత పాటించాలన్నారు. స్వయం ఉపాధి, కుటీర పరిశ్రమల ఏర్పాటు, ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, రుణాలపై నిరుద్యోగ యువతీ, యువకులు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆయా అంశాలపై విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి కార్యాలయంలో వివిధ రకాల మొక్కలు నాటాలని, పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో అన్ని పంచాయతీల కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

హత్యకేసు ఛేదించిన పోలీసులకు రివార్డు

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

మండలంలోని నాగలూరు గ్రామం పెద్దవంక వద్ద గతేడాది గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించి ధర్మవరం రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా ఏడాది తర్వాత పూడ్చిన శవాన్ని బయటకు తీసి రీపోస్ట్‌మార్టం చేయించారు. అతడిని హత్యచేసిన ఐదుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. హత్య కేసును చాకచక్యంగా ఛేదించిన పోలీసులు శుక్రవారం అమరావతిలో డిజిపి హరీష్‌కుమార్ గుప్తా నుంచి రివార్డు, అభినందనలు పొందారు. అప్పటి ఎస్పీ వి.రత్న, ఇప్పటి ధర్మవరం డీఎస్పీ హేమంత్ కుమార్, రూరల్ సిఐ ప్రభాకర్, ఎస్ఐ శ్రీనివాసులు, సిబ్బంది బి.చత్రునాయక్, జి.బాలకృష్ణ, కె.అనిల్‌కుమార్ ఉత్తమ(ఎబిసిడి) అవార్డు కింద నగదు అందుకున్నారు.



అమరావతిలో పోలీసులకు రివార్డు అందజేస్తున్న డిజిపి

సచివాలయ సిబ్బందికి సర్వేపై అవగాహన

ప్రజాశక్తి-గుడిబండ

ఏకీకృత కుటుంబాలపై ప్రతి సచివాలయ సిబ్బంది గ్రామాల్లో సర్వే చేయాలని ఎంపీడీవో కేశవరెడ్డి సూచించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం మీటింగ్ హాలులో శనివారం ఏకీకృత కుటుంబాల సర్వేపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి సచివాలయ సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రతి కుటుంబం వివరాలను సేకరించి నివేదికను తయారు చేయాలన్నారు. ఏ కుటుంబంలో కూడా తమకు ప్రభుత్వ పథకాలు అందలేదని ప్రజల నుంచి మాట రాకూడదన్నారు. ప్రతి సచివాలయ ఉద్యోగి వారి క్లస్టర్ల పరిధిలో సమగ్రమైన సర్వే నిర్వహించి వారికి కావాల్సి సదుపాయాలు, గ్రామాల్లో మౌలిక సదుపాయాల గురించి తెలుసుకొని నివేదిక తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ నాగరాజు నాయక్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


విద్యార్థులకు మోడల్ పేపర్లు పంపిణీ చేసిన దాతలు, యుటిఎఫ్ నాయకులు

యుటిఎఫ్ 'పది' మోడల్ పేపర్లు పంపిణీ

ప్రజాశక్తి-రొద్దం

యుటిఎఫ్ రూపొందించిన పదో తరగతి మోడల్ పేపర్లను శనివారం మండలంలోని కోగిర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందజేశారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జిసి.నరేష్‌కుమార్ సమక్షంలో కోగిర ఉపాధ్యాయులు అశోక్ సౌజన్యంతో 51 మంది విద్యార్థులకు మోడల్ పేపర్లను ఉచితంగా పంపిణీ చేశారు. దాత అశోక్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ మోడల్ పేపర్లను బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఊరు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. నరేష్ కుమార్ మాట్లాడుతూ యుటిఎఫ్ ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసమే కాకుండా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల శ్రేయస్సు కోసం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరి, యుటిఎఫ్ నాయకులు ఓబులేశు, సభ్యులు శివ, ఆది, జినేష్‌జైన్, నరసింహులు, సురేంద్ర, అశోక్, రామాంజనేయులు, మహేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అవార్డు గ్రహీత అబ్దుల్ వజీద్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

ప్రజాశక్తి-గాండ్లపెంట

స్థానిక ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయులు అబ్దుల్ వజీద్ ఉత్తమ అవార్డు అందుకున్న సందర్భంగా శనివారం పాఠశాలలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అవార్డు గ్రహీత అబ్దుల్‌వజీద్‌ను పలువురు ఉపాధ్యాయులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబోధనతో క్రమశిక్షణ నేర్పించడం, బాధ్యతగా పాఠశాల నిర్వహిం చడం, విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రతి నెలా సమావేశాలు నిర్వహించడంతో అబ్దుల్‌వజీద్ ఈ నెల 11వ తేదీ అమరావతిలో సిఎం చంద్రబాబు నుంచి ఉత్తమ అవార్డు అందుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున, కోశాధికారి నాగరాజు నాయక్, జిల్లా కార్యదర్శి తాహెర్‌అలీ, కార్యదర్శి శ్రీనివాసులు, చంద్రశేఖర్, హబీబుల్లా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-కదిరి టౌన్

పట్టణంలో ఈ నెల 27, 28 తేదీల్లో నిర్వహిస్తున్న ఇజితిమా(అనంతపురం, హిందూపురం, గోరంట్ల, పెనుకొండ, ధర్మవరం, పుట్టపర్తి, కళ్యాణదుర్గం, రాయదుర్గం, కదిరి) నిర్వహించే ప్రాంగణాన్ని శనివారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పరిశీలించారు. విద్యుత్ అంతరాయం లేకుండా, వాహనదారులకు ఇబ్బంది లేకుండా బైపాస్ రోడ్డు, ఇజితిమా ప్రాంగణంలో వీధి దీపాలు, హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇజితిమాకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, అధికారులు, ముస్లిం మత పెద్దలు, ఇజితిమ నిర్వాహకులు ఉన్నారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-గోరంట్ల

మండలంలో ఐసిడిఎస్ శాఖలో ఖాళీగా ఉన్న 1 కార్యకర్త, 4 ఆయా పోస్టులకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సోమందేపల్లి ప్రాజెక్టు సిడిపిఒ శాంతిలక్ష్మి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పదో తరగతి పాసై, ఆ గ్రామానికి కోడలిగి ఉన్న వారు అర్హులన్నారు. స్థానికంగా నివాసం ఉండాలని, 21 నుంచి 35 ఏళ్ల లోపు వయసు ఉండాలన్నారు. ఈ నెల 22 నుంచి 30వ తేదీ లోపు దరఖాస్తులను సోమందేపల్లి ప్రాజెక్టు సిడిపిఒ కార్యాలయంలో అందజేయాలన్నారు.

సచివాలయ సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి-నంబులపూలకుంట

గ్రామ సచివాలయ సిబ్బంది అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఎంపీడీవో పార్థసారథి తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం వారికి ఒక రోజు శిక్షణ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బందికి ప్రభుత్వం 27 రకాల అంశాలను కేటాయించిందన్నారు. వాటిపై సిబ్బంది కలిసికట్టుగా పనిచేయాలని అప్పుడే మండలానికి గుర్తింపు వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మాధవరెడ్డి దేవదర్శన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, అన్ని శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదాయ వనరులపై శిక్షణ

ప్రజాశక్తి-గాండ్లపెంట

ఆదాయ వనరులపై శనివారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో వీఆర్వోలు, సచివాలయ సిబ్బందికి ఒక రోజు శిక్షణ నిర్వహించినట్లు ఎంపిడిఒ టి.రామకృష్ణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో సొంత వనరుల ఆదాయంపై దృష్టి పెట్టాలన్నారు. దాదాపు 27 రకాల అంశాలపై పనులు గుర్తించి వారికి కేటాయించిన పనులపై దృష్టి సారించాలన్నారు. అన్ని శాఖల అధికారులు బాధ్యతగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ సునీత, వి.పద్మనాభరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ఎన్.అమీర్‌బాషా, వీఆర్వోలు చంద్రశేఖర్, కిష్టప్ప, పంచాయతీ కార్యదర్శులు బాషా, వసుంధర, హరి, లోహిత, అన్ని శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, డిజిటల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ చెత్త బుట్టలు పంపిణీ

ప్రజాశక్తి-గోరంట్ల

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం డిపిఒ సమత, ఎంపీడీవో కమలాబాయి ఆధ్వర్యంలో పట్టణంలోని దుకాణాలు, హోటళ్ల వద్ద ప్లాస్టిక్ చెత్తబుట్టలు పంపిణీ చేశారు. డిపిఒ మాట్లాడుతూ చెత్తను రోడ్డుపై వేయకుండా ఈ బుట్టల్లో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా వేయాలన్నారు. పట్టణంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పారిశుధ్య కార్మికులకు సూచించారు. చెత్తబుట్టల్లో నిల్వ ఉన్న చెత్తను చెత్త కేంద్రానికి తరలించాలన్నారు. కార్యక్రమంలో హస్తకళల రాష్ట్ర డైరెక్టర్ సోమశేఖర్, నాగేనాయక్, నబి రసూల్, అజమతుల్లా, చింతా రామచంద్రారెడ్డి, గ్రామ కార్యదర్శి సంజయ్ నాయక్, ఉత్తమ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు


ప్లాస్టిక్ బుట్టలు పంపిణీ చేస్తున్న అధికారులు

కార్మికులపై పోలీసుల లాఠీఛార్జి దుర్మార్గం

సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-పెనుకొండ

నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత గురువారం శాంతియుతంగా ఆందోళనకు దిగిన మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడం అమానుషం అని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. కార్మికులపై పోలీసుల లాఠీఛార్జ్‌ను ఖండిస్తూ శనివారం సిఐటియు, ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు బాబావలి, ఎపి రైతు సంఘం జిల్లా నాయకులు హరి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటేష్ మాట్లాడుతూ మహిళా కార్మికుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. మున్సిపల్ కార్మికులపై పెట్టిన కేసులను బేషరతుగా వెనక్కి తీసుకోవాలన్నారు. విధుల్లో ఉండగా చనిపోయిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, రిటైర్మెంట్ వయసు 62 ఏళ్లకు పెంచాలని, సమ్మె కాలపు జీతాలు ఇవ్వాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సమ్మెబాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఫక్రుద్దీన్, వ్యకాసం నాయకులు నారా యణ, వెంకటరాముడు, సిఐటియు నాయకులు బావమ్మ, హనుమంతు, సుధాకర్, నరసింహ, తిప్పన్న, హబీబ్, మున్సిపల్ కార్మికులు లక్ష్మీదేవి, నాగమ్మ, అంజమ్మ, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

ప్రజాశక్తి-గోరంట్ల

'నో బ్యాగ్ డే' కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని ఎస్‌ఎపిఎస్ జూనియర్ కళాశాల లో బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల బాలికల్లో కలిగే అనారోగ్య సమస్యలు, విద్యకు ఏర్పడే అడ్డంకులు, చట్టపరమైన శిక్షలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ బాగా చదువుకోవాలని బాల్య వివాహాలను తిరస్కరించాలని సూచించారు. బాల్య వివా హాల వలన కలిగే అనర్థాలను మీ తల్లిదండ్రులు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. చివరగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రమేష్, రామాంజనేయులు, నరసింహప్ప, కళావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

పల్స్‌పోలియోపై అవగాహన

ప్రజాశక్తి-నల్లమాడ

మండలంలోని రెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జి.దీప్తి ఆధ్వర్యంలో శనివారం పల్స్‌పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 21వ తేదీ జరిగే పల్స్‌పోలియో ప్రోగ్రాంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజం నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ పద్మమణి, సిహెచ్ఒ రామంజులు, డిప్యూటీ హెచ్ఇఒ రామచంద్ర, సూపర్వైజర్స్ మహబూబ్ బాషా, పార్వతమ్మ, హెల్త్ అసిస్టెంట్స్ నారాయణ ప్రసాద్, రామచంద్ర, రాజేంద్ర, ప్రమీలమ్మ, ఆశాలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు


లేపాక్షిలో వైద్య సిబ్బందికి అవగాహన కల్పిస్తున వైద్యులు

లేపాక్షి : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు చిరంజీవి ఆధ్వర్యంలో పల్స్‌పోలియోపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండలంలో ఐదేళ్ల లోపు చిన్నారులు 4,327 మంది ఉన్నారని, అందరికీ పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమానికి 45 బూత్‌లు ఏర్పాటు చేసి, 180మంది సిబ్బందిని కేటాయించామన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కృష్ణా జలాలకు పూజలు


ప్రజాశక్తి-గుడిబండ

హంద్రీనీవా కాలువ ద్వారా గుడిబండ చెరువుకు చేరుకున్న కృష్ణా జలాలకు టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనర్సప్ప, సింగిల్‌విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప, డైరెక్టర్ ప్రకాష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షబ్బీర్ శనివారం సాయంత్రం పూజలు చేశారు. అలాగే చెరువు కట్టపైకి పెళ్లి నీటి మట్టాన్ని పరిశీలించారు. వారు మాట్లాడుతూ రైతులు సస్యశ్యామలంగా ఉండాలనే ఉద్దేశంతో సిఎం చంద్రబాబు అత్యంత వెనుకబడిన మడకశిర నియోజకవర్గంలోని అన్ని చెరువులకు సాగునీరు అందించడానికి చొరవ తీసుకోవడం హర్షణీయమన్నారు. నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీళ్లు తీసుకురావడానికి అహర్నిశలు కష్టపడి పని చేసిన ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తికి కృతజ్ఞతలు తెలిపారు.

వైసిపి నుంచి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-మడకశిర టౌన్

పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శనివారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మండలం వైసిపి నాయకులు టిడిపిలో చేరారు. వైసిపి నుంచి నారాయణప్ప, నాగలింగప్ప, నాగేంద్రప్ప, వీరలింగప్ప, శంకరప్ప, మూర్తి, చరణ్, కాంతయ్య, లక్ష్మీకాంత, నరసింహప్ప, హరీష్, నారాయణప్ప, హనుమంతరాయ, హరీష్‌తో పాటు 30 కుటుంబాలు టిడిపిలో చేరగా వారికి తిప్పేస్వామి పసుపు కండువా వేశారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో, నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిడిపిలో చేరామన్నారు. కార్యక్రమంలో భక్తర్‌సాబ్, రఘురామ, రమేష్, కరియన్న పాల్గొన్నారు.


వైసిపి నుంచి టిడిపిలో చేరిన వారికి కండువా వేస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

పంచాయతీ ఆదాయ వనరులపై దృష్టి

శిక్షణలో వక్తలు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

గ్రామ పంచాయతీల్లో సొంత ఆదాయ వనరులపై దృష్టి సారించాలని ఎంపిడిఒ ధనుంజయ సూచించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్వామిత్వ కార్యక్రమంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ పంచాయతీల పరిధిలోని గ్రామకంఠంలో ఉన్న ఇల్లు, ఖాళీ స్థలాలు, ప్రభుత్వా స్థలాలకు సర్వేచేసి హక్కులు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ రంగనాయకులు, విఆర్ఒ జవహర్‌బాషా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నార్పల : పంచాయతీ కార్యదర్శులతోపాటు సచివాలయ సిబ్బంది పంచాయతీ అభివృద్ధికి కృషిచేయాలని ఎంపిడిఒ మమతాదేవి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో గ్రామ పంచాయతీల సొంత ఆదాయ వనరుల పెంపునకు సాంకేతిక వ్యూహాలు - రాష్ట్రీయ గ్రామీణ స్వరాజ్ అభియాన్ 2025-26 మండల స్థాయి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ కలిసికట్టుగా పంచాయతీల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు అన్ని సర్వేలను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ శ్యామల, డిప్యూటీ ఎంపిడిఒ జివిఎస్‌డబ్ల్యూఎస్ సుజాత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శేషారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సుభహాన్, జూనియర్ అసిస్టెంట్ రవీందర్‌నాథ్‌రెడ్డి, టైపిస్ట్ జగన్నాథ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : మండల వ్యాప్తంగా స్వామిత్వ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడిఒ అలివేలమ్మ సచివాలయ సిబ్బందికి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపిడిఒ మాట్లాడుతూ వీఆర్వో, సర్వేయర్లు ఇంటింటికీ వెళ్లి కొలతలు తీసి యజమాని వివరాలను సక్రమంగా సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శివప్రసాద్ వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు విలేజ్ సర్వేర్లు, డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.


నార్పలలో శిక్షణ ఇస్తున్న అధికారులు


కళ్యాణదుర్గంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ ధనుంజయ

యల్లనూరు : స్వామిత్వ, స్వచ్ఛంద పరిసరాల పరిశుభ్రత, గృహాల పన్ను, కొళాయి పన్నులపై పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి శనివారం మండల కేంద్రంలోని స్త్రీ శక్తి కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కరుణసాగర్, డిప్యూటీ ఎంపిడిఒలు, వరప్రసాద్‌రావు, మనోహర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరు : గ్రామ పంచాయతీలో సొంత వనరులను సమకూర్చుకోవడంపై శనివారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.ఇ ందులో భాగంగా ఇంటి పన్ను, దుకాణాల పన్నులు, ఇతర వేలంపాటలు, తదితర వాటిపై క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జి.లక్ష్మీనరసింహ, ఇఒ నాగకృష్ణ, రీసోర్స్‌పర్సన్‌లు కమల్, నాగేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


విజయభాస్కర్‌కు బొకే అందజేస్తున్న దృశ్యం

గుత్తికోట చరిత్రను ఆకాశవాణిలో ప్రసారం చేయండి

గుత్తి : ఎంతో చరిత్ర గల గుత్తి కోట గురించి ఆకాశవాణి ద్వారా ప్రచారం చేయాలని గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు చౌదరి విజయభాస్కర్ కోరారు. అనంతపురంలోని ఆకాశవాణి కేంద్రంలో ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ ప్రియాంకను శనివారం గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడితో పాటు పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందరేగా ఆయన మాట్లాడుతూ గుత్తికోట చరిత్ర ప్రజలకు తెలిసినందుకు ఆకాశవాణి ద్వారా ప్రసారం చేయాలని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి కోట సంరక్షణ సమితి సాంస్క తిక విభాగం చైర్మన్ సాధు శేఖర్, నాయకులు శివ, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.


జెసి ప్రభాకర్‌రెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న ప్రయివేట్ డాక్టర్లు

టౌన్‌బ్యాంక్‌ను కాపాడుకుందాం : జెసిపిఆర్

ప్రజాశక్తి-తాడిపత్రి

పట్టణంలోని టౌన్‌బ్యాంకును లాభాల్లోకి తీసుకొచ్చి కాపాడుకుందామని మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని టౌన్‌బ్యాంకులో ప్రయివేట్ వైద్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రయివేట్ డాక్టర్లు అందరూ సహకరించి షేర్ కాపిటల్‌గా బ్యాంక్‌లో వేసి సహకరించాలని కోరారు. టౌన్‌బ్యాంకును వచ్చే మార్చిలోపు లాభసాటిగా చూపుతానని ప్రయివేటు వైద్యులు తెలిపారు.

క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే అమిలినేని


కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని

శెట్టూరు : కంబదూరు కేంద్రంలోని సిఅండ్ఐజీ చర్చి కమిటీ సభ్యులు, టీడీపీ నాయకుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు శనివారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు గజమాలతో స్వాగతం ముందుగా ఎన్టీఆర్ సర్కిల్లో టిడిపి వ్యవస్థాపకులు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళర్పించారు. తర్వాత క్రైస్తవులతో కలిసి కేక్ కోసం పంచిపెట్టారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

బుక్కరాయసముద్రం : రోడ్డు ప్రమాదంలో మరణించిన టీడీపీ కార్యకర్త బండారు ఆదినారాయణ కుటుంబానికి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి శనివారం రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. రానున్న రోజుల్లో కూడా ఆదినారాయణ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

ప్రయివేట్ పాఠశాలల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం సిటీ : 2026-27 విద్యా సంవత్సరంలో ప్రయివేట్ పాఠశాలలను ప్రారంభించేందుకు అనుమతి కోసం ఈనెల 31వతేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని డిఇఒ ప్రసాద్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల ప్రారంభానికి దరఖాస్తు చేసుకున్న వారికి నిబంధనల ననుసరించి మంజూరు చేస్తామన్నారు. అనుమతి ఇచ్చిన తర్వాత పాఠశాల ప్రారంభానికి కావాల్సిన సదుపాయాలు, గుర్తింపు తీసుకోవడానికి తగు సమయం అవసరమవుతుందన్నారు.

బోయరెడ్డిపల్లిలో కార్డెన్‌సెర్చ్

యాడికి : ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు మండలంలోని బోయరెడ్డిపల్లి గ్రామంలో పోలీసులు ఆదివారం కార్డెన్‌సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఇందులో భాగంగా సిఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అనుమానితుల ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

ఆదర్శ గ్రామయోజన పైప్‌లైన్ పనుల పరిశీలన

నార్పల : ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం కింద సిద్ధరాచర్ల గ్రామంలో కొత్తగా వేసిన బోరుతోపాటు పైప్‌లైన్ పనులను ఎంపిడిఒ మమతాదేవి పరిశీలించారు. అనంతరం ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీర్ జనార్ధన్‌తో కలిసి గొల్లపల్లి గ్రామంలో పిడబ్ల్యు స్కీమ్ బోర్లు పరిశీలించి ప్రజలను తాగునీటి సమస్యను అడిగి తెలుసుకున్నారు.

అన్నదానం


జయనందన్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎంపిడిఒ

శింగనమల : మండల కేంద్రం సమీపంలోని మరవకొమ్మ వద్ద రుష్య శృంగమహాముని, రంగరాయల జ్ఞాపకార్థం సత్యసాయి జిల్లా జయనందన్‌రెడ్డి ఆధ్వర్యంలో 25వ శనివారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిడిఒ భాస్కర్ మాట్లాడుతూ అన్నదానాల్లో కంటే అన్నదానం మహా గొప్పదన్నారు. అలాంటి అన్నదానానికి రామ్‌చరణ్ యాదవ్, జయనందన్‌రెడ్డి పూనుకోవడం సంతోషకరమన్నారు. తర్వాత జయనందన్‌రెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో రుషింగప్ప, నల్లప్ప, అయ్యప్ప, శివ మాలాధారులు, ప్రజలు పాల్గొన్నారు.

నేమకల్లు ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

బొమ్మనహాల్ : మండల పరిధిలోని నేమకల్లులో వెలసిన ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు అనిల్‌కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా స్వామివారికి వెండి కవచం, సువర్ణ కిరీటధారణ, తమలపాకులు, పూజ కుంకుమార్చన పూజలు చేసినట్లు తెలిపారు. భక్తులకు ఉచిత అన్నదానం ఏర్పాటు చేసినట్లు అన్నదాన కమిటీ అధ్యక్షులు తిప్పేస్వామి తెలిపారు.

సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

అనంతపురం కలెక్టరేట్ : విలువల బడుల నిర్వహణపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల అమరావతిలో కలెక్టర్‌ల సమావేశంలో ప్రస్తావించి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించినందుకు సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లెనిన్‌బాబు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యతను తెలియజేసి మంచి పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుందుర్పి మండలంలో మూడు సంవత్సరాల క్రితం మొదలై నేడు కుప్పం దాకా విస్తరించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రాష్ట్ర వ్యాప్తంగా విలువల బడులు నిర్వహణకు చర్యలు తీసుకోవాలని చెప్పడంపై లెనిన్‌బాబు హర్షం వ్యక్తం చేశారు. విలువల బడులు విస్తృతం చేయడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

నిత్యావసర వస్తువులు పంపిణీ


సరుకులను అందజేస్తున్న చంద్రగిరి రాధాయాదవ్

ప్రజాశక్తి-గుత్తి

మున్సిపాలిటీ పరిధిలోని గుత్తి ఆర్ఎస్ వంకగడ్డ బీసీ కాలనీలో నివాసం ఉండే కుటుంబానికి వైసిపి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు చంద్రగిరి రాధాయాదవ్ శనివారం నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. కాలనీకి చెందిన నిజామ్‌కొంతకాలంగా అనారోగ్యానికి గురైయ్యాడు. అతని గాయం కావడంతో వైద్యులు శస్త్ర చికిత్స చేసి కాలును తొలగించారు. దీంతో అతను ఇంటిలో అచేతనంగా ఉంటున్నాడు. కుటుంబం గడవడం కూడా కష్టంగా ఉంటోంది. విషయం తెలుసుకున్న వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు చంద్రగిరి రాధా యాదవ్ ఇంటికి వెళ్లి నిజాంను పరామర్శించి 25 కిలోల సోనామసూరి బియ్యం బస్తా,వంట నూనె పాకెట్లు, కందిపప్పు, శనగపప్పు, పంచదార, పాలు తదితర నిత్యావసర వస్తువులను అందించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

విప్ కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తోందని విప్ కాలవ శ్రీనివాసులు తెలిపారు. రాయదుర్గం-బళ్లారి రహదారిలోని కుంటు మారెమ్మ ఆలయం వద్ద నుంచి సోమలాపురం వరకూ రూ.ఆరు కోట్లతో చేపట్టనున్న పనులకు విప్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.26కోట్లతో అర్ధాంతరంగా ఆగిన రోడ్లను పూర్తి చేయించామన్నారు. గతంలో తాను శాసనసభ్యునిగా ఉన్న సమయంలో సుమారు రూ.250కోట్లతో నియోజకవర్గం నలుదిక్కులా రోడ్ల అభివృద్ధి, పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు చేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ హనుమంతురెడ్డి, మండల కన్వీనర్ హనుమంతు, టిడిపి నాయకులు హనుమంతు, సదాశివరెడ్డి, వెంకటరెడ్డి, కార్యకర్తలు షమీవుల్లా, వీరేష్, కపిల్, తదితరులు పాల్గొన్నారు.


భూమిపూజ చేస్తున్న విప్ కాలవ శ్రీనివాసులు

విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక


శిక్షణ సామగ్రిని అందజేస్తున్న దృశ్యం

అనంతపురం : విద్యార్థుల సమగ్రాభివృద్ధికి 75 రోజుల ఖచ్చితమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు పాపంపేట క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ కార్యదర్శి, కక్కలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొర్తి వెంకటస్వామి తెలిపారు. ఈమేరకు శనివారం ఎఫ్ఎల్ఎన్ శిక్షణకు సంబంధించిన ముద్రిత సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ఛైర్‌పర్సన్ పుల్లా లక్ష్మీదేవి, సి.ఆర్.పి. వెంకటేశులు, కాంప్లెక్స్ పరిధిలోని పలువురు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

23న మండల సమావేశం

పామిడి : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి బోగాతి మురళీమోహన్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నటుల ఎంపిడిఒ తేజోష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్నిశాఖల అధికారులు తమ నివేదికలతో హాజరు కావాలన్నారు.

అంగన్వాడీ కేంద్రాల తనిఖీ

గుంతకల్లు : పట్టణంలోని కొత్త కొట్టాల, బెంచి కొట్టాల-2, మస్తాన్‌పేట-1 అంగన్వాడీ కేంద్రాలను గుత్తి ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఒ భారతి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లల ఎత్తు, బరువులను పరిశీలించారు. వయసు, ఎత్తుకు తగిన బరువు లేని పిల్లలను పరిశీలించి వారి ఇళ్ల వద్దకు వెళ్లి పౌష్టికాహారంపై తల్లితండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు జె.పద్మావతి, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఐసిడిఎస్ సిడిపిఒ భారతి

చెత్త వాహనాలకు డీజిల్ బంద్.?

రూ.70 లక్షల బకాయిలు చెల్లించే వరకు బ్రేక్



ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన చెత్త వాహనాలకు డీజిల్ సరఫరా బంద్ చేశారు. రూ.70 లక్షలకు పైగా డీజిల్ బకాయిలు పేరుకుపోవడంతో పోలీసు శాఖకు చెందిన పెట్రోల్ బంకు వారు చెత్త తరలించే వాహనాలకు డీజిల్ వేయటాన్ని నిలిపివేశారు. ఈ నిర్ణయంతో మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన ఇంటింటి చెత్త సేకరణకు వినియోగించే టిప్పర్స్, కాంపాక్టర్స్‌కు డీజిల్ సరఫరా ఆగింది. గతంలో డీజిల్, పెట్రోల్ ప్రయివేటు బంక్ యజమానులు బకాయిలు ఉన్నా సంబంధిత అధికారుల విజ్ఞప్తిపై డీజిల్ సరఫరాను కొనసాగించేవారు. అధికారులు డీజిల్ బిల్లుల చెల్లింపులు ఆలస్యం అయితే వాటిపై వడ్డీ వేసి ఇచ్చేవారు. పోలీసు శాఖకు చెందిన పెట్రోల్ బంకుల నుంచి డీజిల్ సరఫరా చేయటం ప్రారంభించినప్పటి నుంచి కార్పొరేషన్ పెండింగ్ లేకుండా బిల్లులు చెల్లిస్తేనే డీజిల్ సరఫరా కొనసాగించే ప్రక్రియ ప్రారంభం అయ్యింది. ప్రస్తుతం మున్సిపల్ కార్పొరేషన్‌లో అత్యవసర సేవలకు ఖాతాలో నిధులన్నీ ఇతర బిల్లుల చెల్లింపులకు మళ్లించారు. దీంతో ఖజాను ఖాళీ అయ్యింది. అత్యవసర సేవలైన తాగునీటికి సంబంధించి మోటార్ల రిపేర్లు, ఇతరత్రా వాటికి తక్షణం బిల్లులు చెల్లించేందుకు ఈ ఖాతాను వాడేవారు. ఏడాదికాలంగా ఖాతాలో నిధులన్నీ నేతల సిఫార్సు మేరకు వినియోగించడంతే ఖాళీ అయ్యింది. పీఏబీఆర్ డ్యామ్‌లో కానీ మోటార్లు మొరాయిస్తే తక్షణం పనులు చేపట్టడానికి అవసరమైన నిధులు లేని పరిస్థితి నెలకొంది. అనంతపురం నగరంలో రోజువారి చెత్త 120 టన్నులకు పైగా వస్తోందన్న అధికారుల అంచనా. వీటిని తరలిస్తున్న ట్రాక్టర్లకు డీజిల్ సరఫరా నిలిపివేయడం కాలనీల్లో చెత్త తరలింపు ప్రక్రియపై ప్రభావం చూపుతోంది. వార్డుల్లో చెత్తను తరలించకపోతే నివాసాల మధ్య చెత్త అధికం అయ్యే అవకాశం ఉంది. ఇదే విషయంపై కమిషనర్ బాలస్వామి ఇంజినీరింగ్ అధికారులతో శనివారం నాడు సమావేశమై చర్చించారు. సమస్యను పరిష్కరించేందుకు సూపరిండెంట్ ఇంజినీర్ రాజశేఖర్‌ను డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు శానిటరీ ఇన్స్‌పెక్టర్ ఆంజనేయులు తదితరులతో మాట్లాడారు. బకాయిల చెల్లింపునకు గడువు కోరే అవకాశం ఉంది. ఈ చర్చలు సఫలీకృతం అయితే చెత్త తరలింపునకు మార్గం సుగుమం కానుంది. లేకుంటే వార్డుల్లో చెత్తల్లో కుప్పలు పేరుకుపోవడం ఖాయంగా కన్పిస్తోంది.


సిఎంతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

సిఎంను కలిసిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

శింగనమల : దేశ రాజధాని ఢిల్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మర్యాద పూర్వకంగా కలిశారు. కేంద్ర మంత్రుల సమావేశం కోసం ఢిల్లీలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ శింగనమల నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. ఆయా సమస్యల పరిష్కారానికి సిఎం సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

అంతర్‌రాష్ట్ర పోటీలకు కెటిఎస్ విద్యార్థి

రాయదుర్గం రూరల్ : స్థానిక కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం ప్రథమ సంవత్సరం చదువుతున్న అలీ అంతర్‌రాష్ట్ర బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. చెన్నైలోని ఎస్ఆర్ఎంఐ విశ్వవిద్యాలయంలో ఈనెల 24, 25వతేదీల్లో జరిగే ఇంటర్ యూనివర్సిటీ సౌత్‌జోన్ బాస్కెట్‌బాల్ పోటీల్లో ఎస్కేయు తరుపున పాల్గొననున్నట్లు చెప్పారు.


అలీని అభినందిస్తున్న అధ్యాపకులు

రోగులకు నాణ్యమైన వైద్యసేవలు

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం


మాట్లాడుతున్న రాష్ట్ర అబ్జర్వర్ వెంకట్

రోగు లకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర అబ్జర్వర్ వెంకట్ అన్నారు. శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి రాజేష్‌కుమార్ ఆధ్వర్యంలో రక్తంలో హిమోగ్లోబిన్ శాతం, కచ్చితమైన విలువలు, నాణ్యమైన ఆరోగ్యంపై ఆరోగ్య సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టుగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు, రోగులకు నాణ్యమైన పరీక్షలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్తాఫీసర్ రాణిఎస్తేర్, పిహెచ్ఎన్ ఆది బయమ్మ, సూపర్‌వైజర్ రామలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ జాన్సన్, ల్యాబ్ టెక్నీషియన్ పవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

రాయదుర్గం : పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిఆర్‌జిఎస్) హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ నాగరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే పిఆర్‌జిఎస్ కార్యక్రమంలో రెవెన్యూ సమస్యలు మండల స్థాయిలోనే పరిష్కరించేందుకు హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వ్యాసరచనలో విద్యార్థిని ప్రతిభ


విద్యార్థినితో అధ్యాపకులు

డి.హీరేహాళ్ : జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో మండలం పరిధిలోని పులకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని జె.శ్రీనిధి రెండవ స్థానంలో నిలిచింది. అని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. శ్రీనివాసులు, ఉపాధ్యాయుడు ఓబులపతి, తదితరులు అభినందించారు.

ఆర్టీసీ బస్సు, కారు ఢీ..ఒకరు మృతి

ప్రజాశక్తి-రొద్దం

కర్నాటక రాష్ట్రం పావగడ తాలూకా పరిధిలోని తిమ్మానాయన పేట సమీపంలో ఉన్న గ్రానైట్ పరిశ్రమ వద్ద శనివారం ఉదయం ఆర్టీసీ బస్సు కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ అక్కడికక్కడే మరణించాడు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... శనివారం ఉదయం పెనుగొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ప్రయాణికులతో పావగడకు బయల్దేరింది. తిమ్మానాయనపేట మలుపు వద్ద పావగడ వైపు నుంచి వస్తున్న స్కార్పియో వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో కారు నడుపుతున్న డ్రైవర్ అక్కడికక్కడే మతి చెందారు. మృతుడు కర్నాటక ప్రాంతానికి చెందిన వ్యక్తిగా తెలుస్తోంది. ఆర్టీసీ బస్సును వేగాన్ని నియంత్రించే క్రమంలో రోడ్డు పక్కకు వాలిపోయింది. అయితే పల్టీలు కొట్టకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ సమయంలో బస్సులో దాదాపు 25 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరిలో కొందరికి స్వల్ప గాయాలు అయ్యాయి. ఘటనపై కర్నాటక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


కంపచెట్లలోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

నీలూరు హైవేపై రోడ్డు ప్రమాదం

భార్యాభర్తలు మృతి

ప్రజాశక్తి-పామిడి

పామిడి మండల పరిధిలోని నీలూరు క్రాస్ నేషనల్ హైవే 44పై శనివారం వేకువజామున రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కారును గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో భార్యాభర్తలు అక్కడికక్కడే మరణించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... నీలూరు క్రాస్ వద్ద వెళ్తున్న కారును గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రమాదంలో కారులో ఉన్న కర్ణాటక రాష్ట్రం, చిక్బల్లాపూర్ మండలం, గవిగానహళ్లి గ్రామానికి చెందిన వెంకటేశ్ ఆచారి (60), అతని భార్య గీత (55)ఇద్దరు మతి చెందారు. కారులో ఉన్న విష్ణు భగవాన్ (32), విష్ణు భగవాన్ భార్య, డ్రైవర్ నరసింహమూర్తి (38) గాయపడ్డారు. గాయపడ్డ వారిని స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.


ఘటనా స్థలిని పరిశీలిస్తున్న ఎస్పీ పి.జగదీష్

ఎస్పీ పరిశీలన

పామిడి మండలం నీలూరు సమీపంలో శనివారం వేకువజామున జరిగిన రోడ్డు ప్రమాద స్థలాన్ని ఎస్పీ జగదీష్ పరిశీలించారు. అక్కడి పరిస్థితిని పరిశీలించి ఘటన వివరాలను పామిడి ఇన్‌ఛార్జి సిఐ ప్రవీణ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, వేగ నియంత్రణతో పాటు రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

విద్యుదాఘాతంతో జార్ఖండ్ వాసి మృతి

పుట్లూరు : విద్యుదాఘాతంతో జార్ఖండ్‌కు చెందిన కూలీ మృతిచెందిన ఘటన శనివారం మండల పరిధిలోని మడ్డిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. తోటి కూలీల వివరాల మేరకు.. కరెంట్ కాంట్రాక్టర్ పెద్దయ్య వద్ద కరెంటు పని చేయడానికి జార్ఖండ్‌కు చెందిన హనుగోగా (28) చేరాడు. ఇందులో భాగంగానే శనివారం మడ్డిపల్లి గ్రామంలో ఆర్‌డిఎస్ఎస్ పని కింద విద్యుత్ స్తంభం ఎక్కి పని చేస్తుండగా కరెంట్ షాక్‌కు గురై కింద పడ్డాడు. వెంటనే తోటి కూలీలు ప్రయివేటు వాహనంలో తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.


మృతిచెందిన హనుగోగా

మట్టి ట్రాక్టర్ల పట్టివేత

నార్పల : మండల కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్న మూడు టాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ సాగర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్లలో మట్టి తరలిస్తుండగా స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత

మాలధారులకు అన్నదానం

ప్రజాశక్తి ఆత్మకూరు

ఆత్మకూరు మండల కేంద్రంలో శనివారం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప, శివ స్వామి భక్తులకు శనివారం రాత్రి ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఎమ్మెల్యే ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ అధికారి ప్రతినిధి శశాంక్ బాబు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-తలుపులు

మండలంలోని నూతన కాలువ గ్రామంలో నివసిస్తున్న షేక్ అశ్రఫుల్ కుమారుడు షేక్ మహమ్మద్ రఫీకి ఓ కన్ను లేక అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అతడికి పింఛను కూడా రావడం లేదు. అతడు తల్లితో కలిసి జీవిస్తున్నాడు. అతడి తల్లికి వచ్చే పింఛను సొమ్ముతోనే వారు పూట గడుపుతున్నారు. వారి ఇబ్బందులు తెలుసుకున్న ఫ్రెండ్స్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్ మన్సూర్ శనివారం వారి ఇంటికి వెళ్లి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అలాగే ఎగుపేట వీధిలో షేక్ హుస్సేన్ పీరా కుటుంబానికి మన్సూర్ నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. భవిష్యత్తులో తోడుగా ఉంటామని ఆయా కుటుంబాలకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఆంటోనీ, హుస్సేన్‌పీరా, చక్రీ, తదితరులు పాల్గొన్నారు.

బాల్యవిహాలను అరికట్టాలి:ఎజిసిడిఒ

ప్రజాశక్తి-నంబులపూలకుంట

బాల్యవిహాలను అరికట్టాలని ఎజిసిడిఒ అనిత సూచించారు. స్థానిక కెజిబివిలో శనివారం ఎస్ఒ రెహానా ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థినులకు బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథి ఎజిసిడిఒ మాట్లాడుతూ బాలికలు 18 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం చేసుకోవాలన్నారు. మైనర్ బాలికలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమన్నారు. ఎక్కడైనా మైనర్ బాలికలకు వివాహం చేస్తే పోలీసులు, ఐసిడిఎస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. విద్యార్థినులు పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నరసమ్మ, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

నవోదయ పాఠశాలలో అథ్లెటిక్స్ పోటీలు

ప్రజాశక్తి-లేపాక్షి

స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలో శనివారం ప్రిన్సిపల్ నాగరాజు అధ్యక్షతన పాఠ శాల స్థాయి అథ్లెటిక్స్ మీట్ నిర్వహించారు. ముందుగా ప్రిన్సిపల్ విద్యార్థులకు శారీరక, మానసిక ఆరోగ్యం, పోటీల ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ చిరంజీవి విద్యార్థులకు క్రమశిక్షణ, క్రీడల ప్రాధాన్యతను వివరించారు. ఈ పోటీల్లో ప్రతిభ చాటిన బాలురు, బాలికలకు ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు, ట్రోఫీలు అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు మేనేజర్ జనార్దన్, విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు.

యోగాతో ఒత్తిడి దూరం

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

యోగాతో ఒత్తిడి దూరం కావడంతో పాటు జ్ఞాపక శక్తి పెంచుకోవచ్చని ఆర్ట్ అండ్ కల్చర్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎంబి మహేష్ బాబు తెలిపారు. మండల పరిధిలోని కొండకమర్ల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం నరేంద్ర మోడీ విచార్ మంచ్ తరపున ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహిం చారు. అందులో 300 మంది విద్యార్థులకు యోగాసనాలు వేశారు. ఆయన మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా, జ్ఞాపకశక్తి పెంపుదల కోసం విద్యార్థులకు యోగా నేర్పించామన్నారు. అలాగే అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఎటిఎం ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ. 20 లక్షల నిధులను మంజూరు చేయడానికి సర్వే కూడా జరిగిందన్నారు. కార్యక్రమంలో కొండకమర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణానాయక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమిటీ ఛైర్మన్ రవి, మాజీ ఎంపీపీ ఇస్మాయిల్, అబ్దుల్ రవూఫ్, సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ మహమ్మద్ రఫీ, గ్యాస్ అబ్లూ, ఓబులేసు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బుక్కపట్నం చెరువుకు 'హంద్రీనీవా' నీరు : ఎమ్మెల్యే



ప్రజాశక్తి-బుక్కపట్నం

బుక్కపట్నం చెరువులోకి హంద్రీనీవా కాలువ ద్వారా కొత్త నీరు చేరుతోందని, తద్వారా నీటి మట్టం పెరుగుతుందని, కావున చిన్నారులు, మహిళలు, ఈతరానివారు, ఎవరైనా అటువైపు వెళ్లకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి సూచించారు. చెరువు మరువ పారుతున్న నీటిలో ఎవరూ దిగవద్దని ప్రజలకు సూచించారు. చెరువులో బోటింగ్ నడుస్తోందని, అక్కడ ఎవరూ చెరువులో దిగవద్దని ఇరిగేషన్, పంచాయతీ శాఖల ఆధ్వర్యంలో తక్షణం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

ఘనంగా విద్యా వక్ష్ ఇంటర్నేషనల్ ప్రీస్కూల్ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి- హిందూపురం

విద్యార్థి దశ నుంచి మంచి అలవాట్లు, పట్టుదల, ఆలోచన శక్తులను పెంపొందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని మున్సిపల్ ఛైర్మన్ డిఈ రమేష్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి గంగప్ప పేర్కొన్నారు. పట్టణంలోని డిబి కాలనీలో ఉన్న విద్యా వక్ష్ ఇంటర్నేషనల్ ప్రీస్కూల్ వార్షికోత్సవ వేడుకలు శనివారం స్థానిక కంచి కామాక్షి కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ ఛైర్మన్ రమేష్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఆలోచనలతో విద్యార్థులు సాంకేతికంగా అభివద్ధి చెందాలని, ప్రతి ఆలోచన విధానాన్ని కొత్తగా రూపొందించడం ద్వారా విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ బయట పడుతుందన్నారు. రేపటి భావి భారత పౌరులుగా సమాజానికి వచ్చే విద్యార్థులు అన్ని విషయాలలో విశేష ప్రావీణ్యం కలిగి ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణతో కలిగిన విలువలను ఉపాధ్యాయులు బోధిస్తారని, విద్యా వక్ష్ ఇంటర్నేషనల్ పాఠశాలలో చదివిన ప్రతి విద్యార్థి భవిష్యత్‌లో అగ్రస్థానంలో నిలబడుతారని పేర్కొన్నారు. అనంతరం ఆటల పోటీలలో విజయం సాధించిన చిన్నారులకు బహుమతుల ప్రదానం చేశారు. రాష్ట్ర స్థాయిలో విద్యా వక్ష్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్‌కి స్టేట్ అవార్డు రావడం చాలా గొప్ప విషయమని యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రయివేటు స్కూల్ అసోసియేషన్ శంకర్ నారాయణ్, మధుగిరి మునిసిపల్ వైస్ ఛైర్మన్ జి.ఆర్. సుజాత, విద్యా వక్ష్ పాఠశాల కార్యదర్శి ఎమ్.ఎస్.సందీప్ నారాయణ్, ప్రధానోపాధ్యాయురాలు ఎన్.లావణ్య, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యా వృక్ష్ ప్రీ స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ ఛైర్మన్

పట్టణాభివృద్ధికి ప్రజలు సహకరించాలి

అహమ్మద్ నగర్ వార్డు పర్యటనలో ఛైర్మన్ రమేష్



వార్డులో సమస్యలు తెలుసుకుంటున్న మున్సిపల్ ఛైర్మన్ రమేష్‌కుమార్

ప్రజాశక్తి- హిందూపురం

ఎమ్మెల్యే నందమూరి బాలకష్ణ నేతృత్వంలో హిందూపురం పట్టణ అభివృద్ధికి ఎన్నో చర్యలు తీసుకోవడం జరుగుతోందని, ఇందుకు ప్రజలందరూ సహకరించాలని మున్సిపల్ ఛైర్మన్ డిఈ రమేష్ కుమార్ కోరారు. శనివారం వార్డు పర్యటనలో భాగంగా పట్టణంలోని అహమ్మద్ నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రహదారులు ఏర్పాటు చేయాలని, కాలువలు లేకుండా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వీధి దీపాలు వెలగడం లేదని తదితర సమస్యలను స్థానికులు ఆయన దష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా నూతన రహదారుల ఏర్పాటు, కాలువలు నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వార్డు ప్రజలకు ఎమ్మెల్యే నందమూరి బాలకష్ణ ఆధ్వర్యంలో ఇటీవల విడుదలైన రూ.92.50 కోట్లతో వార్డుల అభివద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షేక్ రేష్మా భాను, రాఘవేంద్ర, పట్టణ టీడీపీ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, టీడీపీ మైనార్టీ అధ్యక్షులు అన్వర్, టీడీపీ నాయకులు కిరోసిన్ బాబు, సాదిక్, టింబర్ రాజు, వెంకటేష్, షబ్బీర్ , అబ్బు, సచివాలయ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తులు అందజేత

ప్రజాశక్తి-పెనుకొండ

ఓ ఉపాధ్యాయురాలు విద్యార్థులు కోరుకున్న దుస్తులు అందజేసి దాతృత్వం చాటుకున్నారు. నగర పంచాయతీ పరిధిలోని వెంకటరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న గిరిజమ్మ అదే పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న తల్లిదండ్రులు లేని 11 మంది విద్యార్థులకు ఓ కార్పొరేట్ వస్త్ర దుకాణంలో విద్యార్థులు కోరుకున్న దుస్తులు కొనిచ్చారు. వాటిని శనివారం ఎంఇఒ రాఘవయ్య విద్యార్థినీ, విద్యార్థులకు పంపిణీ చేశారు. గిరిజమ్మ దాతృత్వాన్ని ప్రశంసించారు. కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయుడు నారాయణస్వామి, ఉపాధ్యాయులు భారతి, కరుణకుమారి, రేష్మభాను, ఆనందమ్మ, నరేష్‌కుమార్, బాబు, చంద్రశేఖర్ విద్యార్థులు, ఎస్ఎంసి ఛైర్మన్ రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

భూ రీసర్వేను వేగవంతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

జిల్లాలో భూ రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ ఆదేశించారు. కలెక్టర్ శనివారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రీసర్వే, హాస్టల్ నిద్ర తనిఖీలు, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర, జిఎస్‌డబ్ల్యుఎస్ డాక్యుమెంట్ల అప్‌లోడ్, తదితర అంశాలపై జిల్లా, డివిజన్, అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆయా ప్రభుత్వ కార్యక్రమాల పురోగతిలో లోపాలను సరిదిద్దుకొని మెరుగైన నిర్వహణతో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని ఆదేశించారు. ప్రతి అధికారి తన పరిధిలోని అంశాలపై పూర్తి సమాచారంతో ఉండాలన్నారు. రైతులు, భూస్వాములకు ఎలాంటి అన్యాయం జరగకుండా పారదర్శకంగా, ఖచ్చితంగా భూ రీ సర్వే ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు. రీ సర్వేకు సంబంధించి అభ్యంతరాలు, ఫిర్యాదులు ఉంటే వెంటనే పరిష్కరించాలని, ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. తహశీల్దార్లు, ఆర్డీవోలు ఈ అంశాన్ని ప్రాధాన్యతతో పర్యవేక్షించి, ఫీల్డ్ స్థాయిలో సమస్యలు తలెత్తకుండా చూడాలని స్పష్టం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల భద్రత, హాజరు, వసతి, తాగునీరు, విద్యుత్, శౌచాలయాలు, భోజన నాణ్యత వంటి అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని స్పష్టం చేశారు. నివేదికల్లో గుర్తించిన లోపాలను కాలపరిమితిలో తప్పనిసరిగా సరిదిద్దాలన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కేవలం కార్యక్రమాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో కనిపించేలా మార్పు రావాలని సూచించారు. గ్రామ, మండల, పట్టణ స్థాయిలో తడి-పొడి చెత్త వేరు చేయడం, ఘన-ద్రవ వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్యం, ప్రజల భాగస్వామ్యం పెంచే దిశగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీ, గ్రామపంచాయతీల్లో పురోగతి నివేదికలు క్రమం తప్పకుండా సమర్పించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు సువర్ణ, విఎస్ఎస్ శర్మ, మహేష్, ఆనందకుమార్, ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు, డీఎల్పీవోలు, డిప్యూటీ ఎంపిడీవోలు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈలు, ఏఈఈలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న హైకోర్టు జడ్జి హరిహరనాథ శర్మ

విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం

హైకోర్టు జడ్జి జస్టిస్ హరిహరనాథ శర్మ

ప్రజాశక్తి-హిందూపురం

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరిహరనాథశర్మ సూచించారు. హిందూపురం రూరల్ మండల పరిధిలోని కిరికెర ఎల్ఆర్‌జి మెమోరియల్ ఆడిటోరియంలో శనివారం ఎల్ఆర్‌జి పబ్లిక్ స్కూల్, విద్యాలయం, జూనియర్ కళాశాల విద్యార్థులకు రాజ్యాంగం, చట్టం, హక్కులు, విధుల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరై జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో విద్యాభ్యాసం సాగించి సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అలాగే రాజ్యాంగం, చట్టం, హక్కులు, బాధ్యతల గురించి వివరించారు. అంతకుముందు ఎల్ఆర్‌జి పబ్లిక్ స్కూల్‌ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యాసంస్థల కార్యదర్శి బాల సుందరం హైకోర్టు న్యాయమూర్తిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ భారతి, విద్యాలయం ప్రధానోపాధ్యాయురాలు సుధ, కళాశాల ప్రిన్సిపల్ బ్రహ్మాచారి, విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ ప్రసాద్, పరిపాలనాధికారి సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధి కీలకం

జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నాగరాజు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

మహిళలు అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి సాధించి, ఆర్థికంగా బలపడితే సమాజంలో వారికి గౌరవం లభిస్తుందని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజు తెలిపారు. పుట్టపర్తి మండల సమాఖ్య కార్యాలయంలో శనివారం జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఉద్యం రిజిస్ట్రేషన్, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జనరల్ మేనేజర్ మాట్లాడుతూ ఉద్యం రిజిస్ట్రేషన్ ప్రాము ఖ్యత, చిన్న పరిశ్రమల స్థాపన, ఉపాధి అవకాశాలపై ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వివరించారు. ఎంపిడిఒ బాలక్రిష్ణుడు మాట్లడుగూ మహిళలు చిన్న చిన్న పరిశ్రమలు స్థాపించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలన్నారు. అనంతరం 50 మందికి ఉద్యమ్ రిజిస్ట్రేషన్ చేశారు. వివిధ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మురళి, రెవెన్యు అధికారి సురేష్ , పరిశ్రమల శాఖ విస్తరణ అధికారులు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ వెలుగు అధికారి పాల్గొన్నారు,

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి- హిందూపురం

హిందూపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు హిందూపురం మున్సిపాలిటీ, హిందూపురం రూరల్, చిలమత్తూరు, లేపాక్షి మండలాల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు, ఆయా పోస్టులకు ఈ నెల 22 నుంచి 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఒ వరలక్ష్మి తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో ఓ కార్యకర్త, 12 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఖాళీల భర్తీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా చేపడతామన్నారు. మార్గదర్శకాల్లో పేర్కొన్న అర్హతలు, నియమ నిబంధనలను అభ్యర్థులు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ఖాళీలకు సంబంధించిన పూర్తి వివరాలకు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సంప్రదించాలని ఆమె తెలిపారు.

విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలే దేశ భవిష్యత్తుకు పునాది

జిల్లా స్థాయి సైన్స్‌ఫేర్‌లో కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్

ప్రజాశక్తి-బుక్కపట్నం

విద్య వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచడమే కాకుండా, భవిష్యత్తులో పరిశోధకులు, శాస్త్రవేత్తలుగా ఎదగడానికి దోహదం చేస్తాయని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ఆవిష్కరణల శక్తిని పెంపొందించడమే లక్ష్యంగా జిల్లా స్థాయి సైన్స్ ఫేర్‌ను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. స్థానిక డైట్ కాలేజీలో శనివారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు సమస్యలను గుర్తించి శాస్త్రీయ పరిష్కారాలను ప్రతిపాదించడమే నిజమైన విజ్ఞానం అన్నారు. ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచడమే కాకుండా, భవిష్యత్తులో పరిశోధకులు, శాస్త్రవేత్తలుగా ఎదగడానికి దోహదపడతాయన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లాలోని వివిధ మండలాల నుంచి 250కి పైగా శాస్త్రీయ ప్రాజెక్టులు ప్రదర్శనకు వచ్చాయన్నారు. విద్యార్థులు వ్యవసాయం, నీటి నిర్వహణ, పర్యావరణం, గ్రీన్ ఎనర్జీ, ఆరోగ్యం, గణితం, ఆధునిక సాంకేతికత వంటి విభిన్న రంగాల్లో వినూత్న ఆలోచనలతో రూపొందించిన ప్రాజెక్టులు ప్రశంస నీయమన్నారు. చివరగా ప్రథమ స్థానంలో నిలిచిన ప్రాజెక్టులను, విద్యార్థులను ప్రకటించారు. కార్యక్రమంలో డిఇఒ కిష్టప్ప, అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసరావు, వినయ్‌మోహన్, లాజరస్, సూపరిండెండెంట్ ప్రసాద్, ఎడ్యుకేషనల్ ఆఫీసర్ రెడ్డప్ప, రాష్ట్ర డైరెక్టర్లు వెంకటేష్, పత్తి చంద్రశేఖర్, వెంకటరమణ, పూల శివప్రసాద్, ఎంఇఒలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





విద్యార్థులు తయారు చేసిన నమూనాల గురించి తెలుసుకుంటున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

పరిశుభ్రత పెంచడమే 'ముస్తాబు' ఉద్దేశం

ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

ప్రజాశక్తి-కదిరి అర్బన్

విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతను పెంచే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం స్కూళ్లు, కాలేజీల్లో 'ముస్తాబు' కార్యక్రమం చేపట్టిందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. పట్టణంలోని గిరి జన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో శనివారం నిర్వహించిన ముస్తాబు కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సిఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఇలాంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాలతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రధానంగా విద్యార్థులకు చేతులు కడిగే పద్ధతుల గురించి వివరించాలన్నారు. సబ్బు లేదా హ్యాండ్‌వాష్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వారాంతపు పరిశుభ్రత చెక్ లిస్ట్‌లో భాగంగా గోళ్లు, జుట్టు, పాఠశాల యూనిఫామ్ శుభ్రంగా ఉంచుకోవడమే ముస్తాబు కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, ఎంఇఒ చిన్నకృష్ణ, ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు, మిద్దె రేణుక, అధికారులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నల్లచెరువు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ఈ శనివారం ప్రతిపాఠశాలలో ముస్తాబు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరన తహశీల్దార్, ఎంఇఒలు, అధికారులు మాట్లాడుతూ విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, స్వీయ రక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ప్రభుత్వం రూపొందించిన సృజనాత్మక విద్యా కార్యక్రమం ముస్తాబు అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, పాఠశాల వాతావరణం మెరుగుపరచడం, పాఠశాల పరిశుభ్రతకు బాటలు వేయడం వంటి వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

టిడిపి మండల కన్వీనర్‌కు సన్మానం

ప్రజాశక్తి-నల్లచెరువు

టిడిపి మండల కన్వీనర్‌గా రెండోసారి ఎన్నికైన బొమ్మిరెడ్డిపల్లి రాజుని శనివారం ఉపాధి హామీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. రాజు మాట్లాడుతూ పార్టీ నాయకులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు పారదర్శకంగా వ్యవహరించి అందరికీ న్యాయం జరిగేలా చూస్తానన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్లపై ఫిర్యాదు

ప్రజాశక్తి-పరిగి

మండల వ్యాప్తంగా వెలసిన అక్రమ లేఔట్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పరిగి గ్రామస్తులు డిఎల్‌డిఒ రామకృష్ణకు వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వందల లేఔట్లు వేశారని, చాలా లేఔట్లలో ప్రభుత్వ నిబంధనలు పాటించలేదన్నారు. కావున ఆయా లేఔట్లపై విచారణ చేపట్టాలని కోరారు. అలాగే పంచాయతీలకు ఇవ్వాల్సిన ప్రభుత్వ స్థలాల విషయంలో కఠినంగా వ్యవహరించాలన్నారు. అలాగే గ్రామంలో నెలకొన్న సమస్యలను ఏకరువు పెట్టారు. స్పందించిన ఆయన గ్రామంలో నీరు, పారిశుధ్యం, తదితర సమస్యలను పరిష్కరించాలని సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అలాగే అక్రమ లేఔట్లపై విచారణ జరిపి నిబంధనలు పాటించని లేఔట్ల అనుమతులను రద్దు చేసి, యజమానులపై చర్యలు తీసుకుంటామన్నారు.

ఉచిత పశు వైద్యశిబిరం

ప్రజాశక్తి-తనకల్లు

మండలంలోని బొంతలపల్లి పశువైద్యశాల పరిధిలో ఉన్న పాలెంవారిపల్లి గ్రామంలో శనివారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. అందులో నట్టల నివారణ మందులు, గర్భకోశ వ్యాధులకు ప్రత్యేక చికిత్స, చూడి నిర్ధారణ, వ్యాధి నివారణ టీకాలు, వ్యాధులపై అవగాహన కల్పించారు. 60 పశువులకు నట్టల నివారణ మందు వేశారు. ఆవులకు గర్భ సంబంధిత వ్యాధి చికిత్స చేశారు. శిబిరంలో పశు వైద్యులు డాక్టర్ పి.హరినాథరెడ్డి, పశువైద్య సహాయకులు విజయకుమార్, పశుసంవర్ధక సహాయకులు రెడ్డి మణికంఠ, గోపాల మిత్ర ఎంసి.నరసింహులు, పాడి రైతులు పాల్గొన్నారు.

28న జిల్లా యాదవ మహాసభ

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీ పట్టణంలోని గణేష్ సర్కిల్ వద్ద ఉన్న సాయి ఆరామంలో జిల్లా యాదవ మహాసభ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనరసప్ప యాదవ్ శనివారం తెలిపారు. పట్టణంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహాసభకు అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంగళరావు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర యాదవ సంఘం నాయకులు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులకు జనాభా ప్రాతిపదికన ప్రతి రాజకీయ పార్టీ సముచిత స్థానాలు కేటాయించాలని నిర్ణయిస్తారన్నారు. కావున జిల్లాలోని యాదవ సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దేవనరసింహప్ప, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల ఉమాపతి, నాయకులు శ్రీరామ్, గంగాధర్, రంగస్వామి, బాబు, రాజగోపాల్, వెంకటేష్, వేణుగోపాల్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' పేరు మార్పు సిగ్గుచేటు : సిపిఎం

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్చడం సిగ్గు చేటని సిపిఎం నాయకులు మండిపడ్డారు. ఉపాధి హామీ చట్టంపై కేంద్ర ప్రభుత్వం చేసిన సవరణకు వ్యతిరేకంగా శనివారం సిపిఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీనగర్ గాంధీ విగ్రహం వద్ద కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, సిపిఎం సీనియర్ నాయకులు ఎస్‌హెచ్.బాషా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటువంటి చరిత్రాత్మక కార్యక్రమం పేరు మార్చడం సిగ్గు చేటని దుయ్యబట్టారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి శేషంపల్లి మారుతి, సిఐటియు మండల అధ్యక్షులు అయూబ్‌ఖాన్, సిఐటియు నాయకులు ఎల్. ఆదినారాయణ, చేనేత మండల నాయకులు ఖాదర్‌బాషా, హరి, నరసింహారెడ్డి, పోతులయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం పేరు మార్చడాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. పరమేష్ మాట్లాడుతూ బిజెపికి పాలన చేతకాక ప్రభుత్వ పథకాల పేర్లు మారుస్తుందని మండిపడ్డారు. పేదలకు ఉపాధి కల్పించి వలసలు ఆపాలనే సంకల్పంతో గతంలో యుపిఎ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం తెచ్చిందన్నారు. అయితే ప్రస్తుత బిజెపి ప్రభుత్వం ఆ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నిందన్నారు. వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, వ్యవసాయానికి ఉపాధి హామీని అనుసంధానం చేసి రైతులకు భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిచో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గొట్లూరు ఈశ్వరయ్య, రాముడు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పల్స్‌పోలియోపై ర్యాలీ

ముదిగుబ్బ : పల్స్‌పోలియోపై శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ శ్వేత, సిహెచ్ఒ సరస్వతమ్మ ఆధ్వర్యంలో ఆసుపత్రి నుంచి బస్టాండ్ కూడలి వరకూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పిల్లల నిండు జీవితానికి రెండు చుక్కలు అంటూ నినాదాలు చేశారు. ర్యాలీలో హెల్త్ అసిస్టెంట్ సనావుల్లా, కౌన్సిలర్ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.